# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 153 | ఆదివారం 01-06 -2025 | పేజీలు : 12 | వెల - 3


## టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన జగన్

**విలువల గురించి మాట్లాడడమా?**
**మూల్యాంకనంలో వ్యత్యాసం 16.8**
**మీ హయాంలో 17-20 శాతం తేడాలు**
**జగన్‌కు మంత్రి లోకేశ్ కౌంటర్**

చిన్నప్పుడే టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన జగన్ నుంచి హుందాతనం ఆశించడం తప్పే అవుతుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విద్యార్థుల యూనిఫాం నుంచి చిక్కీల వరకు పార్టీ రంగులు వేసుకుని, సొంత పేర్లు పెట్టుకున్న ఆయన ఇప్పుడు విలువల గురించి మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. పదో తరగతి మూల్యాంకనంపై మాజీ సీఎం జగన్ శనివారం పలు ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఎక్స్ ద్వారా ఆయనకు లోకేశ్ కౌంటర్ ఇచ్చారు.




## జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల్లోనే సరుకులు

**జూన్ 1 నుంచి పేదలకు రేషన్ దుకాణాల్లోనే నిత్యావసరాలు**
**ప్రతినెలా 1 నుంచి 15 వరకు సరుకుల పంపిణీ**
**ఉదయం 8-12, సాయంత్రం 4-8 వరకు షాపులు తెరిచే ఉంటాయి**
**దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ అందించే సౌకర్యం**
**గత ప్రభుత్వ ఇంటింటి రేషన్ విధానంపై పవన్ విమర్శలు**

రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన







## టీచర్ ఉద్యోగాలకు భారీ పోటీ

**16,347 పోస్టులకు 5.77 లక్షల దరఖాస్తులు**
**సగటున ఒక్కో పోస్టుకు 35 మంది పోటీ**
**ఎస్జీటీకి 25, స్కూల్ అసిస్టెంట్‌కు 28**
**పీజీటీ పోస్టులకు ఏకంగా 152 మంది**
**ఈ నెల 6 నుంచి 30 వరకు పరీక్షలు**
**87.8 శాతం మందికి ఫస్ట్ ఆప్షన్ సెంటర్లు**
**ఆగస్టు రెండో వారంలో ఫలితాలు వెల్లడి**

సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్న నేపథ్యంలో పోటీ తీవ్రస్థాయిలో నెలకొంది. 16,347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగా 3,35,401 మంది 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. సగటున ఒక్కో పోస్టుకు 35.33 మంది పోటీపడుతున్నారు. వారికి ఈ నెల 6 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులకు హాల్‌టికెట్లు శనివారం విడుదలయ్యాయి. కంప్యూటర్ ఆధారంగా జరగనున్న ఈ పరీక్షల కోసం రాష్ట్రం సహా ఇతర రాష్ట్రాల్లో 150 సెంటర్లు ఏర్పాటుచేశారు. ఏపీతో పాటు హైదరాబాద్, చెన్నై, బరంపురం, బెంగళూరుల్లో పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల కోసం 5 జిల్లాలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకోగా 87.8 శాతం మందికి మొదటి ఆప్షన్ జిల్లాలోనే పరీక్షా కేంద్రం కేటాయించారు. ఆగస్టు రెండో వారంలో డీఎస్సీ ఫలితాలు విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు తెలిపారు.

### ఎనిమిది మంది మావోయిస్టుల లొంగుబాటు

ములుగులో 8 మంది మావోయిస్టు సభ్యులు జిల్లా ఎస్పీ శబరిష్ ఎదుట శనివారం లొంగిపోయారు.



## చెయ్యేరు.. జనం మురిసేరు!

**చంద్రబాబుకు నీరాజనం**
**2 గ్రామాల్లో 6 గంటల పర్యటన**
**సమస్యలు విని.. పరిష్కారం**
**జూన్ 12 తర్వాత గేర్ మారుస్తా**
**ఆకట్టుకున్న చంద్రబాబు ప్రసంగం**

సీఎం తో సమస్యలు చెప్పుకున్నారు..వెంటనే పరిష్కా రం చూపారు.. హామీలు ఇచ్చారు..జనం మురి సేరు..మా బాబే అంటూ జేజేలు పలికారు.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని కాట్రేనికోన, ముమ్మిడివరం మండలాల పరిధిలోని రెండు గ్రామాల్లో శనివారం ఆరు గంటలపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ప్రజావేదిక నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం పురికొల్పారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మరో సమావేశం నిర్వహించి కేడర్‌కు నేనున్నాను అనే భరోసాను కల్పించారు. నేనున్నంత వరకు టీడీ పీకి ఓటమి ఉండదంటూ కేడర్ హర్షధ్వానాల మధ్య చంద్రబాబు ప్రకటించారు. సీహెచ్ గున్నేపల్లిలోని హెలిప్యాడ్‌కు శనివారం 12 గంటలకు చేరుకున్న చంద్రబాబుకు జిల్లాకు చెందిన



## హైవే నెత్తురోడుతోంది



- జాతీయ రహదారిపై పెరుగుతున్న ప్రమాదాలు
- జేఆర్‌పురం సర్కిల్‌లో అధికం
- ఐదు నెలల్లో 20 మంది మృతి
- వంతెనలు, సర్వీసు రోడ్ల వద్ద కానరాని సూచికలు
- చాలా చోట్ల వెలగని విద్యుత్ దీపాలు

గత నెల 10న రణస్థలం మండలం పైడిభీమవరం నుంచి లావేరు మండలం బెజ్జిపురం మధ్య జాతీయ రహదారిపై మూడు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. గత నెల 3న ఎచ్చెర్ల బైపాస్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో టీడీపీ నాయకుడు అడపా శ్రీను మృతిచెందాడు. ద్విచక్ర వాహనంపై

## 11 నెలల పాలనలో సంక్షేమ జోరు

**11 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామన్న సీఎం చంద్రబాబు**
**దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీ అని వెల్లడి**
**భవిష్యత్తులో పింఛన్లు మరింత పెంచే అవకాశం ఉందని సూచన**
**గత ప్రభుత్వం స్కీముల పేరుతో స్కాములు చేసిందని ఆరోపణ**
**జూన్ 1 నుంచి దుకాణాల ద్వారా రేషన్, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు**



అధికారంలోకి వచ్చిన 11 నెలల వ్యవధిలోనే రాష్ట్ర ప్రజలకు అపూర్వమైన రీతిలో సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏటా రూ.34 వేల కోట్లను పింఛన్ల కోసం కేటాయిస్తున్నామని, భగవంతుడి ఆశీస్సులు ఉంటే భవిష్యత్తులో



# చెయ్యేరు.. జనం మురిసేరు!

ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి కాట్రేనికోన మండలం చెయ్యేరులో చెరువు పూడికతీత పనుల్లో నిమగ్నమైన ఉపాధి శ్రామికులతో చెరువుగట్టున నడుస్తూ ముచ్చటించారు. ప్రజావేదిక సభలో చలోక్తులు, చురకలు, వార్నింగ్‌లు, హెచ్చరికలు చేస్తూ చేసిన ప్రసంగం అందరినీ ఉర్రూతలూగించింది. ఈ నెల 12వ తేదీ నాటికి ఏడాది పాలన పూర్తి కావడంతో పాలనా పరంగా గేర్ మారుస్తానంటూ సంకేతాలు పం పారు. చెయ్యేరులోని ప్రజావేదిక సభకు చేరుకుని రెండు బంగారు కుటుంబాలను దాతలకు దత్తత ఇచ్చారు. అదే వేదికపై సుమారు గంటా 45 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ప్రజావేదికలో నివేదికలను తప్పుడు తడకలుగా ఇవ్వడంతో అధికారులను మందలించారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో 10వేల ఇళ్లకు సోలార్ పవర్ కల్పించకపోతే 'ఎమ్మెల్యే పవర్ కట్' అవుతుందంటూ చంద్రబాబు వ్యాఖ్యానించడంతో సభలో నవ్వులు వెల్లివిరిశా యి. అవినీతి అధికారులకు ఘాటైన హెచ్చరికలు చేశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తాన న్నారు. ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని కొందరు స్వార్థపరులు హత్యగా విష ప్రచారం చేశారన్నారు. బంగారు కుటుంబాలకు భవిష్యత్తుకు భరోసా ఇస్తూ దాతలకు బాధ్యతలు అప్పగించారు. సాయంత్రం 5.45 గంటలకు సీహెచ్.గున్నేపల్లి నుంచి హెలికాప్టర్‌పై ఉండవల్లిలోని నివాస గ ృహానికి బయలుదేరి వెళ్లారు. మీరు చెప్పినట్టే అధిషా'నం నడుస్తుంది..

**నాయకులు, కార్యకర్తలకు చంద్రబాబు దిశానిర్దేశం** పార్టీకి కార్యకర్తలే ముఖ్యం. మీ అభిప్రాయాల మేరకే పార్టీ అధిషా'నం నడుచుకుంటుంది. అనునిత్యం ప్రజలతో మమేకమై ఓటుబ్యాంకు పెంచే దిశగా పనిచేయాలని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ముమ్మిడివరం మండలం సీహెచ్.గున్నేపల్లి సత్తెమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో జరిగిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రోజు ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు పెట్టాం. రాబోయే ఎన్నికల్లో గతంలో ఓడిన 11 అసెంబ్లీ స్థానాలు మనమే గెలవాలి. టెక్నాలజీని పెంచుకుని సేవలు విసరిస్తున్నాం. ప్రజలతో కార్యకర్తలు మమేకమై మరింత పేరు తెచ్చుకోవాలని స్పష్టం చేశారు. ముమ్మిడివరం నియోజకవర్గం టీడీపీ కంచుకోట. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో మహిళల ప్రాధాన్యత పెంచాల్సి ఉందన్నారు. 25 మార్కెటింగ్ కమిటీ చైర్మన్ల నియామకానికి సంబంధించి సర్వే నిర్వహించగా కొంతమందికి 90 శాతం, కొంతమందికి 50 శాతం రిపోర్టు వచ్చిందన్నారు. ఎస్సీ ఓటు బ్యాంకు పెంచేందుకు పీ4 అమలు చేస్తున్నాం అంటూ చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పనితీరుపై చంద్రబాబు సంత ృప్తి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా పోస్టింగుల్లో వెనుకబడి ఉన్నారంటూ చురక వేశారు. నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ముమ్మిడివరం నగర పంచాయతీ పార్టీ అధ్యక్షుల పనితీరు విశ్లేషించారు. బెస్ట్ అవార్డులు తీసుకున్న క్లస్టర్ ఇన్‌చార్జి గొలకోటి దొరబాబు, యూనిట్ ఇన్‌చార్జి దూలిపూడి వెంకటసుబ్బారావు, బూత్ ఇన్‌చార్జిల దంగేటి వీరప్రసాద్‌లను అభినందించారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**రూ.2 లక్షల చొప్పున పరిహారం** ఇటీవల గోదావరిలో గల్లంతై మ ృత్యువాత పడ్డ బాలుర కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఎక్స్‌గ్రేషియా రూ.2 లక్షల చొప్పున పరి హారం ప్రకటించి వెంటనే అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అవగాహన లేకుండా సరదాల కోసం స్నానాలకు దిగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటూ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి శ్రామికులతో 15 నిమిషాలు.. నాయకుడంటే ఎలా ఉండాలి.. ప్రజలతో మమేకం కావాలి.. వారి సమస్యలు తెలుసుకోవాలి.. వాటి పరిష్కారానికి మార్గా లు వెతకాలి.. చెయ్యేరు గ్రామంలో ఇటువంటి ఆసక్తికరమైన సంఘటనే చోటుచేసుకుంది. ఆ గ్రామంలో రూ.9.86 లక్షలతో చేపట్టనున్న చెరువు పూడికతీత పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. నరేగా పథకం కింద అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామీ మహిళా శ్రామికులతో ముచ్చటించారు. వారితో కలిసి చెరువు గట్టున తిరుగుతూ ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ల పథకంపై అభిప్రాయాలు అడిగి తెలుసుకు న్నారు. పెన్షన్ పంపిణీలో లోటుపాట్లు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. గ్రామంలో ఉన్న టీడీపీ నాయకుల పనితీరు.. ఉపాధి కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ చెరువులో పూడికతీత పనులు ఎంతకాలం ఉంటాయని ఉపాధి కూలీలను అడగ్గా, రెండు నెలల పాటు ఉంటాయని సమాధానమిచ్చారు. సుమారు పదిహేను నిమిషాల పాటు వారితో గడిపి పథకాల అమలుపై సమాధానాలు రాబట్టి సంత ృప్తిని వ్యక్తంచేశారు.

**అడిగింది లేదనకుండా.. అన్నీ ఓకే..!** చెయ్యేరు ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి హామీల వర్షం కురిపించారు. వ ృద్ధ గౌతమీ నదీపాయపై పల్లంకుర్రు–జి.మూలపాలెం మధ్య అసం పూర్తిగా ఉన్న వారధి నిర్మాణాన్ని రానున్న మూడేళ్లలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ముమ్మిడివరం– కాట్రేనికోన వంతెన, గోగులంక బ్రిడ్జి, కుండలేశ్వరం బ్లడ్‌బ్యాంక్ ఆధునీకరణ, చెయ్యేరులో చెరువును సీపీడబ్ల్యూ పథ కంలో మంజూరు చేయాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు కోరారు. వీటికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను చంద్రబా బు వెంటనే ఆదేశించారు. చెయ్యేరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని కోరారు. వీటికి యాక్షన్‌ప్లాన్ తయారుచేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో బీసీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ కావాలని కోరడంతో మం జూరు చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆగస్టు నాటికి బంగారు కుటుంబాల సర్వే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**సీఎంతో చిన్నారులు.. చిరు కోరిక!**

నాడు సీఎం అంటే ప్రజలకు దూరం..దూరం.. నేడు సీఎం చిన్నారులకూ దగ్గరే.. చెయ్యేరు ప్రజావేదిక వద్ద అదే గ్రామానికి చెందిన కొందరు చిన్నారులు ముఖ్యమంత్రితో మాట్లాడడానికి ప్రయత్నించారు.. అది గమ నించిన సీఎం దగ్గరకు పిలిచి ఏం కావా లమ్మా అని అడిగారు.. అంతే చిన్నారుల్లో పట్టలేని ఆనందం.. అడిగిందే తడవుగా క్రికెట్ ఆడుకోవడానికి క్రికెట్ కిట్ కావాలి సార్ అంటూ కోరారు. అడిగిందే తడవుగా వెంటనే కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్‌ను పిలిచి వెంటనే చిన్నారులకు క్రికెట్ కిట్ అందించాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చెయ్యేరు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్ ద్వారా చిన్నారులకు క్రికెట్ కిట్ అందజేశారు. కిట్ అందుకున్న చిన్నారులు సంతోషం వ్యక్తం చేశారు.

# 11 నెలల పాలనలో సంక్షేమ జోరు

ఈ మొత్తాన్ని మరింత పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. అవినీతికి తావులేని సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని చెయ్యేరు గ్రామంలో జరిగిన "పేదల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న రత్నమ్మ, మరియమ్మ అనే ఇద్దరు మహిళలకు ఆయన స్వయంగా పింఛన్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు** తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మందికి ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రేపు ఒకటో తేదీ ఆదివారం అయినందున, లబ్ధిదారుల సౌకర్యార్థం ఒక రోజు ముందుగానే, అంటే శనివారమే పింఛన్ల పంపిణీ పూర్తి చేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల పంపిణీ అస్తవ్యస్తంగా ఉండేదని, కేవలం రూ.200 ఉన్న పింఛనును తమ ప్రభుత్వమే రూ.2 వేలకు పెంచిందని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం, రూ.3,000 పింఛనును రూ.4,000కు పెంచిన ఘనత తమదేనని అన్నారు. డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు చొప్పున పింఛను అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లే, పింఛన్లను కూడా పంపిణీ చేస్తున్నామని, భగవంతుని దయ ఉంటే భవిష్యత్తులో ఈ మొత్తాన్ని మరింత పెంచుతామని పునరుదాటించారు. భర్త మరణించిన మహిళలకు అండగా నిలిచేందుకు వితంతు పింఛను పథకాన్ని పటిష్ఠంగా అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వెంటనే పింఛను అందేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక 71,380 మందికి రూ.4 వేల చొప్పున పింఛను అందించామని వివరించారు. రెండు నెలల పింఛను కలిపి తీసుకుంటున్న 1,22,975 మంది, మూడు నెలల పింఛను కలిపి తీసుకుంటున్న 9,176 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.111.41 కోట్లను విడుదల చేసినట్లు వెల్లడించారు. మనకంటే ఆర్థికంగా బలమైన, అధిక ఆదాయం కలిగిన రాష్ట్రాలు ఉన్నప్పటికీ, వారికంటే మనమే ఎక్కువ పింఛను అందిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఉదాహరణకు, దేశంలోనే అత్యధిక ఆదాయం కలిగిన మహారాష్ట్రలో రూ.1000, తెలంగాణలో రూ.2,500 మాత్రమే పింఛను ఇస్తున్నారని పోల్చి చెప్పారు. ప్రతి ఇంటికీ పెద్ద కొడుకులా అండగా ఉంటానన్న తన మాటను నిలబెట్టుకున్నానని, ఏడాదికి 100 రోజులు కష్టపడితే వచ్చే రూ.30 వేల ఆదాయం కంటే, తామిచ్చే రూ.48 వేల పింఛనే ఎక్కువని ఆయన అన్నారు.

**రేషన్ పంపిణీ, ఉద్యోగాల భర్తీపై కీలక ప్రకటనలు** జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. వ ృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందిస్తామని, రేషన్ వద్దనుకునే వారికి నగదు బదిలీ (డీబీటీ) పద్ధతిలో డబ్బులు అందజేస్తామని తెలిపారు. గతంలో డోర్ డెలివరీ పేరుతో అవకతవకలు జరిగాయని, రేషన్ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలించి మాఫియాను నడిపారని ఆరోపించారు. విద్యా వ్యవస్థ బలోపేతంలో భాగంగా, ఈ ఏడాది జూన్ నెలలో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, నియామక పత్రాలు అందజేస్తామని సీఎం హామీ ఇచ్చారు. "తల్లికి వందనం" పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ తల్లుల ఖాతాల్లోకి తలసరి రూ.15 వేలు జమ చేస్తామన్నారు. "అన్నదాత" పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తామని, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశామని గుర్తుచేశారు. మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు.

పేదల ఆకలి తీర్చేందుకు రూ.5కే నాణ్యమైన భోజనం అందించే అన్నా క్యాంటీన్లను త్వరలో ప్రతి నియోజకవర్గానికి విస్తరిస్తామన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఇప్పటికే రద్దు చేశామని, చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్‌మెంట్‌కు ఉత్తర్వులు జారీ చేశామని చెప్పారు. పవర్ లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. స్వర?కారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం చేశామని వివరించారు. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించామని, వేద విద్య అభ్యసించే నిరుద్యోగ యువతకు "యువగళం" కింద నెలకు రూ.3 వేలు అందిస్తున్నామని తెలిపారు. "దీపం" పథకం కింద అర్హులైన మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని, ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ సిలిండర్ల డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు.

## "నోటుబాకో"ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ములుగు డిఎం అండ్ హెచ్ ఓ

### నోటుబాకో ర్యాలీని ప్రధాన ఆస్పత్రి ములుగు నుండి బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు

**ములుగు జిల్లా బ్యూరో: పల్లె వెలుగు ( మే 31)** తెలంగాణ రాష్ట్ర కుటుంబ సంక్షేమ మరియు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కమిషనర్ ఆదేశానుసారం రోజు వరల్డ్ నోటుబాకో ర్యాలీని ప్రధాన ఆస్పత్రి ములుగు నుండి బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ప్రజలలో "నోటుబాకో" ఆలోచన కలిగించి గుట్కా, తంబాకు, సిగరెట్ బీడీ లాంటివి కి ప్రజలను దూరంగా ఉంచడమే ఈ ర్యాలీ ఉద్దేశమని, భారతదేశంలో మూడు లక్షల పైచిలుకు మరణాలు కేవలం పొగ త్రాగడం వలనె సంభవిస్తున్నాయని, పొగాకులో ఉండే నికోటిన్ అనే పదార్థము మెదడుపై పనిచేసి మత్తు బానిసలుగా గురవుతున్నారని తెలిపారు. గుట్కా, తంబాకు ,సిగరెట్, బీడీ పొగ ఉత్పత్తులలో ఉత్పత్తులలో 69 రకాల క్యాన్సర్ కారక రసాయనాలు ఉంటాయని అవి వాడడం వలన లంగ్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ లు వస్తాయని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం వలన తాగే వ్యక్తితో పాటు ఇతరులకు కూడా ఈ అనర్థాలు సంభవిస్తాయని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో సినిమా హాల్లో మార్కెట్లలో విద్యాసంస్థలలో మరియు ఆసుపత్రుల వంటి ప్రదేశాలలో పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు వాడడం చట్టరీత్యా నేరమని అది ఉల్లంఘించిన వారిపై రెండు వేల రూపాయల జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం పొగాకు దూరంగా ఉందాంబి ఆరోగ్యంగా జీవిద్దాం, గుట్కాలు తినొద్దుబి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు ,పొగాకు వాడొద్దుబి క్యాన్సర్కు గురి కావొద్దు, అనే నినాదాలతో పాటు సమాజంలో ని ప్రజలను పొగాకు దూరంగా ఉంచుతామని ప్రతిజ్ఞ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ్ అన్వేష్ డెమో సంపత్ డిపి ఏమో సాంబయ్య, ఎన్సిడి కోఆర్డినేటర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు రాయిని గూడెం దేవేందర్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య మరియు వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






## టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన జగన్

"జగన్ ప్రజా జీవితంలో, వ్యక్తిగత జీవితంలోనూ ఫెయిల్ అయ్యారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలను రద్దుచేసిన మీరూ మాట్లాడుతున్నారా?. అధికారంలో ఉన్నప్పుడు టీచర్లను మద్యం షాపుల వద్ద కాపలా పెట్టిన మీరు ఇప్పటికీ వారి పట్ల కక్షపూరితంగానే వ్యవహరిస్తున్నారు. మీరు తీసుకొచ్చిన జీవో 117 వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. టీచర్లను, విద్యార్థులను సన్నద్ధం చేయకుండానే సీబీఎసఈ తీసుకొచ్చారు. నేను మంత్రి కాగానే వారికి పరీక్ష నిర్వహించగా 90శాతం మంది ఫెయిల్ అయ్యారు. వారి భవిష్యత్తు కోసం సీబీఎసఈని వాయిదా వేశాం. ఐబీ తీసుకొచ్చినట్టు కలలు కంటున్నారు. వాస్తవానికి మీరు తీసుకొచ్చింది ఐబీ సిలబస్ కాదు. ఐబీ అమలుకు రిపోర్ట్ కోసం రూ.5 కోట్లు ఖర్చు చేశారు అంతే. ఇక టోఫెల్ బోధించే టీచర్లు లేకపోయినా టోఫెల్ తెచ్చినట్లు జబ్బలు చరుచుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.4,500 కోట్లు, గుడ్లు, చిక్కీలకు రూ.వెయ్యి కోట్లు బకాయిలు పెట్టిపోయారు. మీ హయాంలో టీచర్ల బదిలీలకు మంత్రి డబ్బులు వసూలు చేశారన్నది బహిరంగ రహస్యం. మీరు భ్రష్టు పట్టించిన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నా. రాజకీయాలకు అతీతంగా టీచర్ల బదిలీలు చేస్తు న్నాం." అని పేర్కొన్నారు.

**రీకౌంటింగ్ కొత్తది కాదు!** పదో తరగతి జవాబు పత్రాల రీకౌంటింగ్ అనేది కొత్త విధానం కాదని మంత్రి లోకేశ్ తెలిపారు. "ఈ ఏడాది 45,96,527 జవాబుపత్రాలు మూల్యాంకనం చేశారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ తర్వాత 11,175 పేపర్లలో మాత్రమే వ్యత్యాసం వచ్చింది. ఇందులో మానవ తప్పిదం 0.25శాతం మాత్రమే. బాధ్యులపై చర్యలు కూడా తీసుకున్నాం. అదే జగన్ హయాంలో 2022లో 20శాతం, 2023లో 18శాతం, 2024లో 17శాతం వ్యత్యాసాలు వచ్చాయి." అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల్లోనే సరుకులు

తెలిపారు. ఈ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు. గత ప్రభుత్వం పేదలకు రేషన్ సరుకులు అందించే చౌకధరల దుకాణాలను మూసివేసిందని పవన్ విమర్శించారు. "ఇంటింటికీ సరుకులు అందిస్తామని చెప్పి, రూ.1,600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. అయితే, ఇంటింటికీ ఇవ్వడం మానేసి, నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ప్రధాన కూడళ్లలో వాహనాలు నిలిపి సరుకులు పంపిణీ చేయడంతో ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడ్డారు" అని ఆయన అన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకోవాల్సి వచ్చిందని, చిరుద్యోగాలు చేసుకునేవారు సెలవులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన రేషన్ బియ్యం, ఇతర సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని పవన్ తెలిపారు. ఈ విచారణలో భాగంగా వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవుల్లో పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకే, తిరిగి చౌకధరల దుకాణాల ద్వారానే పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర?యించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త విధానంలో భాగంగా, దివ్యాంగులు మరియు 65 ఏళ్లు పైబడిన వ ృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుదాటించారు.

## హైవే నెత్తురోడుతోంది

జాతీయ రహదారి–16 ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రతిరోజూ ఏదోఒక చోట ప్రమాదాలు సంభవించి ప్రజలు మ ృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా రణస్థలం మండలం పైడిభీమవరం నుంచి ఎచ్చెర్ల మధ్య అధికంగా ప్రమాదాలు జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జేఆర్‌పురం సర్కిల్ పరిధిలోనే ప్రమాద కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. జనవరి నుంచి ఇప్పటివరకూ రోడ్డు ప్రమాదాల్లో 20 మంది చనిపోయారు. జిల్లాలో సుదీర్ఘ జాతీయ రహదారి ఉంది. రణస్థలం మండలం పైడిభీమవరం నుంచి ఇఛ్ఛాపురం వరకూ 197 కిలోమీటర్ల మేర హైవే విస్తరించి ఉంది. పైడిభీమవరం నుంచి నరసన్నపేట వరకూ ఆరులైన్ల రహదారి 57 కిలోమీటర్ల మేర ఉంది. నరసన్నపేట నుంచి ఇఛ్ఛాపురం వరకూ విస్తరించాల్సి ఉంది. రహదారి విస్తరణలో భాగంగా పైడిభీమవరం నుంచి నరసన్నపేట వరకూ 30 వంతెనలు నిర్మించారు. పరిమిత సంఖ్యలో యూటర్న్‌లు ఏర్పాటు చేశారు. ఈ యూటర్నుల వద్ద గ్రామాల పేర్లను సూచించే బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు అయోమయానికి గురై ముందుకు వెళ్లిపోతున్నారు. కొంతదూరం వెళ్లిన తరువాత దారి తప్పిపోయామని గుర్తించి రాంగ్ రూట్‌లో వెనక్కి వస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదాల బారినపడుతున్నారు.

**57 ప్రమాద స్పాట్లు..** ప్రమాదాలు నియంత్రించడానికి, ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకే జాతీయ రహదారిని విస్తరించారు. కానీ, రోడ్డు విస్తరణ తరువాత ప్రమాదాలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. వాహనాల అతివేగం, వేగ నియంత్రణ చర్యలు, పోలీసుల తనిఖీలు లేకపోవడం వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో జాతీయ రహదారిపై 57 ప్రమాద స్పాట్లను గుర్తించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల్లోపు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్టు పోలీసులు సైతం గుర్తించారు. సర్వీసు రోడ్లు ప్రారంభం, ముగింపుల వద్ద భారీ బోర్డులు కనిపించేలా ఏర్పాట్లు చేయడం లేదు. చిన్నపాటి బోర్డులు ఏర్పాటు చేయడంతో వాహనదారులు గుర్తించడం లేదు. అందుకే జిల్లా వ్యాప్తంగా హైవేపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

## పదవి విరమణ చేసిన జోహార్ రెడ్డికి ఘనంగా సన్మానం



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) మే 31:** ఈరోజు పదవి విరమణ చేయుచున్నటువంటి గార్లపాటి జోహార్ రెడ్డి ఎంపీడీవో మరియు ఎంఏ మహీమూద్ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని తర్వాతి జీవితాన్ని ఆనందంగా గడపడానికి ప్లాన్ చేసుకోవాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ ఇంచార్జీ స్థానిక సంస్థ ఏం సంపత్ రావు మాట్లాడుతూ జవహర్ రెడ్డి సేవలు మరువలేనివి అని గొప్ప సేవ భావం గల వ్యక్తి అని వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు ఎంఏ మహీమూద్ కు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డివిజన్, మండల అధికారులు, టీజీవోస్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె రామక ృష?, సెక్రటరీ జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి సంఘ నాయకులు రాజు, శిరీష యశ్వంత్ విజయ భాస్కర్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## గోశాలల అభివ ృద్ధికి ప్రత్యేక కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర?యం తీసుకున్నారు. రాష్ట్రంలో గోశాలల అభివ ృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్.





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక 10 వ వార్డు నశం వీధిలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పింఛన్లు అందజేశారు. ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1,000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2,000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. గత ప్రభుత్వంలో 2,000 ఉన్న పెన్షన్ ని 3,000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని , టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3,000/- రు పెన్షన్ ని 4,000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1,000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7,000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేపు జూన్ 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే అంటే ఈరోజు 31 మే 2025 వ తేదీన నంద్యాల నశం వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జి కమిషనర్ వెంకట దాస్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , 19 వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్ మున్నా , 15 వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు , మాజీ కౌన్సిలర్లు అజ్మీర్ , మిద్దె హుస్సేన్ , 10 వార్డ్ టీడీపీ నాయకులు ఫయాజ్ , ఆసిఫ్ , సమీయుల్లా , హుస్సేన్ వాలి , మాభాష , జాకీర్ మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేయాలి

## -మంత్రి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. మే 31 . (పల్లె వెలుగు ):** డాక్టర్ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్ర శేఖర్ రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఫరూక్ ను నంద్యాల క్యాంపు కార్యాలయంలో, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ.వి.ఆర్. ప్రసాద్ లతో కలసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందరరేగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో తాను కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ గా, కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ గా పని చేసే సమయంలో వైద్య,ఆరోగ్యశాఖ మంత్రిగా ఫరూక్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి క్యాన్సర్ యూనిట్ కోసం, ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించిన విషయం గుర్తు చేసి మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన వ్యక్తి ప్రతిష్టాత్మక డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందరరేగా మంత్రి వైస్ చాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్ ను కోరారు.

# తాగుబోతులు! తస్మాత్ జాగ్రత్త



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు** బహిరంగ ప్రదేశాలలో ప్రభుత్వాలకు సంబంధించిన ప్రదేశాలలో ఎక్కడైనా సరే! మద్యం సేవించారా! ఇక మీ పని సరి! సబ్ జైలులో ఊచలు లెక్క పెట్టుకోవాల్సి ఉంటుంది అని అంటున్నారు బండి ఆత్మకూరు పోలీసులు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు అరిచినారు ఎస్పీ మంద జావలి ఆల్ ఫోన్స్ సూచనల మేరకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీసులు దృష్టి సారించారు. ఇందుకు సులభంగా మద్యం సేవించి ఇస్తున్న వ్యక్తులను పేకాట ఆడుతున్న వ్యక్తులను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలను పోలీసులు వినియోగిస్తున్నారు. తాజాగా డ్రోన్ కెమెరా సహకారంతో బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామ పరిసర ప్రాంతాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులను పోలీసులు గుర్తించారు. డ్రోన్ కెమెరా నిఘాతో పోలీసులు అక్కడి చేరుకున్నారు. మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్పై జగన్మోహన్ తెలిపారు. మద్యం తాగి గ్రామాలలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్ఐ జగన్మోహన్ హెచ్చరించారు.

# శ్రీశైలంలో యోగాంధ్ర కార్యక్రమం పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



**పల్లె వెలుగు శ్రీశైలం..** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఈరోజు ఉదయం 7 గంటలకు యోగాంధ్ర కార్యక్రమాన్ని శ్రీశైలం దేవస్థానం శ్రీనివాసరావు నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం ప్రధాన ఆలయ రాజ గోపురం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద స్థానిక శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి,1500 మందితో యోగ కార్యక్రమాన్ని శ్రీశైలం దేవస్థానం నిర్వహించారు ఈ యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లను కూడ శ్రీశైలం దేవస్థానం అధికారులు చేశారు ఈ యోగాంధ్ర కార్యక్రమంను ఉద్దేశించి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా రాష్ట్రంలో నెలరోజులపాటు యోగ కార్యక్రమాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారని దానిలో భాగంగా శ్రీశైలంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని మన జిల్లాలో మొట్టమొదటిసారిగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని రోజు దినచర్యలలో భాగంగా యోగాను కూడ అలవాటు చేసుకుంటే ఆయుష మరింతగా పెరుగుతుందని ఆరోగ్యంగా ఉంటామని రోగాల బారిన పడకుండా సంతోషంగా ఉండవచ్చని ఈ కార్యక్రమం సందరరేలోనే కాకుండా శ్రీశైల క్షేత్రంలో ఒక మంచి యోగ గురువును పెడితే ఇటు భక్తులకు ప్రజలకు ప్రతిరోజు యోగ ఆసనాల ద్వారా శిక్షణ ఇవ్వొచ్చని తెలిపారు మన జిల్లాలో 5 క్షేత్రాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించబోతుండగా మన జిల్లాలో యోగ శిక్షణ ఇచ్చే వారి ద్వారా 8 లక్షల మందికి యోగా కార్యక్రమాల్లో పాల్గొంటారని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పలువురు అధికారులు,సిబ్బంది భక్తులు,పుర ప్రజలు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....






# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి చెందిన తలారి శ్రీనివాసులు (56) అనే వ్యక్తి శుక్రవారం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మృతుడు ఏడాది కాలం నుండి కడుపునొప్పితో బాధపడుతున్నాడని నొప్పికి తాళలేక జీవితం పై విరక్తి చెంది ఈనెల 24న నారాయణపురం గ్రామంలోని ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఎస్ఐ తెలిపారు. ఆనాటి నుండి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

# డీసీ పల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..




**మర్రిపాడు మే 31 పల్లె వెలుగు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం. రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు మండలం ధర్మారావు చెవు పల్లి పంచాయతీ నందు ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల. జనార్ధన్ నాయుడు,మండల టీడీపీ అధ్యక్షులు దేవరాల. గంగాధర్ యాదవ్,మాజీ టీడీపీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది మండల అధ్యక్షులు దేవరాల. గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమానికి బీజం వేసింది తెలుగుదేశం పార్టీ అని, సంక్షేమాలకు అధ్యుడు నందమూరి తారక రామారావు కనుక ఆయన పేరు మీదనే ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నామకరణం చేసిందని ఎన్టీఆర్ సంక్షేమ మార్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని ఈ సందరరేగా పెరిగిన పెన్షన్ల విధానాన్ని ఆయన విశదీకరించారు రెండు వేలు ఆ తరువాత 4000 చేసిన ఘనత బాబు దేనని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దామా. సుబ్బారావు టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# యోగా వల్ల ప్రయోజనాలు ఎన్నెన్నో!







## ముగిసిన శిక్షణ తరగతులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు :** యోగా చాలా పురాతనమైన ఆధ్యాత్మిక మరియు శారీరక అభ్యాసం. ఇది సుమారు 5000 సంవత్సరాల క్రితం భారతదేశంలో ఉదవేంచింది యోగ పదం సంస్కృతంలోని "యూజ్ "నుండి వచ్చింది. యోగ యొక్క ప్రాచీన మూలాలు వేద గ్రంథంలోని మరియు సింధులోయ నాగరికతలో కనుగొనబడ్డాయి. 19వ శతాబ్దపు చివరలో మరియు 20 శతాబ్దపు ప్రారంభంలో స్వామి వివేకానంద యోగాను పాశ్చాత్య దేశాలకు పరిచయం చేశారు యోగా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉంది దీనిని ఆరోగ్యకరమైన జీవనం కోసం ఒక సాధనంగా వినియోగిస్తున్నారు. యోగ అనేది శారీరిక మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సహాయపడే ఒక పురాతన భారతీయ అభ్యాసం. ఇది అనే ఒక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండి వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడుతుంది. యోగ ఆవశ్యత బలం భంగిమను మెరుగుపరుస్తుంది. మరియు కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యోగా ఒత్తిడిని తగ్గించి వేస్తుంది. మనసును ప్రశాంతత పరుస్తుంది. ఏకాగ్రతను పెంచడంతోపాటు మానసిక స్పష్టతను కలిగిస్తుంది. యోగా మనసును మరియు శారీరానికి సంబంధం కలిగి ఉండటం ద్వారా వ్యక్తిగత వృద్ధికి తోడ్పడుతుంది. యోగ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. యోగ విద్యార్థుల దృష్టిని ఏకాగ్రతను పెంచుతుంది జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుంది. యోగా జీవనశైలిని స్వీకరించడం ద్వారా పర్యావరణ స్పృహ పెరుగుతుంది. స్థిరత్వం తో పాటు శ్రద్ధ గల జీవనాన్ని ప్రోత్సహిస్తుంది యోగ అనేది ఒత్తిడికి ప్రసిద్ధి చెందిన విరుగుడు మరియు నిద్ర విధానాలను ప్రోత్సహిస్తుంది. కాలక్రమేణ యోగాను అభ్యసించేవారు తక్కువ వచ్చెడిస్తాయని ఆనందం మరియు శ్రేయస్సు యొక్క భావాలను పెంచుతారు. ఎందుకంటే యోగ భంగిమలు మరియు శ్వాసపై దృష్టి కేంద్రీకృతం ధ్యానం ఒక రూపంగా పనిచేస్తుంది. ఇలా యోగా భ్యాసం చేయడం ద్వారా ఎన్నెన్నో ప్రయోజనాలను పొందే అవకాశం ఉంది. ప్రజల దృష్టినియోగవైపు మళ్లించేందుకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిశ్చయించారు. ఈ మేరకు దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా అధికారులకు ప్రజలకు ఈనెల 27 నుండి ప్రత్యేకంగా శిక్షణ తరగతులను నిర్వహిస్తూ ఉన్నారు. యోగాలోశిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు నాగేశ్వరరావు చరితలు అభ్యాసకులకు శిక్షణ ఇచ్చారు. ఈ యోగాసనాల వల్ల శారీరక మానసిక ఆరోగ్యం సిద్ధించడం కాదు ఒత్తిడిని జయించడం జరుగుతుందని వివిధ రకాల రుగ్మతలను దూరం చేసుకునే అవకాశం ఉంటుందని శిక్షకులు అభ్యాసకులకు వివరించారు. బండి ఆత్మకూరు లోని లక్ష్మీ జనార్దన్ స్వామి దేవాలయంలో జరిగిన ఐదు రోజుల ఈ శిక్షణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దస్తగిరి తాసిల్దార్ పద్మావతి వైద్యాధికారులు భావన సబితా ఆయుర్వేద వైద్యాధికారి నాగరాజు, పీహెచ్ ఎన్ మాధవి తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఆ షా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**మర్రిపాడు మే 31 పల్లె వెలుగు :** మర్రిపాడు మండలకేంద్రంలోని బాలుపల్లి (గుంతపాలెం )లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ జనార్ధన్ నాయుడు సూచనల మేరకుఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్ డి గౌష్ బాషా వృద్ధులు వితంతువులకు, దివ్యాంగులకు రైతు సేవా కేంద్రం సహాయకురాలు లక్ష్మి లహరి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు4వేల రూపాయలు ఇస్తామని చెప్పి, అదనంగా 3నెలలపెన్షన్ ను అందజేశారు. ప్రతి నెలా 4వేల రూపాయలపెన్షన్ ను ఉద్యోగులు అబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఇచ్చి తమ హామీలను నెరవేర్చా రన్నారు.మే మాసం పెన్షన్ ను 1వతేదీ ఆదివారం కావడంతో 31వ తేదీన పంపిణీ చేశారు. దీనితో పెన్షన్ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలోట్రాన్స జెండర్స్ రైస్ కార్డులు, ఆధార్ కార్డులు జారీ



**ఏలూరు,చీఫ్ బ్యూరో మే, 31 పల్లె వెలుగు** జిల్లాలో ట్రాన్సజెండర్స్ రైస్ కార్డుల జారీకి జూన్, 4వ తేదీన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి చెప్పారు. ఈ కేంద్రంలో ట్రాన్సజెండర్స్ కు రైస్ కార్డులు, ఆధార్ కార్డులు జారీ, ఆధార్ కార్డులో మార్పులు, రైస్ కార్డులో కుటుంబ సభ్యులు మార్పులు, చేర్పులు, ఆధార్ కార్డులో చిరునామా, తదితర మార్పులు చేస్తారని, ట్రాన్సజెండర్స్ ఈ కేంద్రం ద్వారా అందించే సేవలు వినియోగించుకోవాలని జేసీ ధాత్రిరెడ్డి చెప్పారు.

# కారును ఢీకొన్న కర్ణాటక ఆర్టీసీ బస్సు ఒకరి మృతి..



**ఉరవకొండ మే 31 పల్లె వెలుగు ప్రతినిధి** ఉరవకొండ మండలం బూదగవి గ్రామం వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారును కరా?టక ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కరా?టక రాష్ట్రం హంపి నుంచి ధర్మవరం వెళుండగా ఘటన జరిగింది. కారులో ఇరుక్కున్న క్షతగాత్రులను బయటకు తీయడానికి పోలీసులు, స్థానికులు తీవ్రంగా శ్రమించారు. గాయపడ్డ వారిని 108 లో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# ఇలకైలాసమైన శ్రీశైలం దేవస్థానం లో యోగాంధ్ర కార్యక్రమాలు



**ఆరోగ్యం ఆధ్యాత్మిక సాధనకు యోగ ప్రధాన ప్రక్రియ**
**ప్రతి ఒక్కరు యోగ క్రియలను అనుసరించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

శ్రీశైలం/నంద్యాల, మే 31:(పల్లె వెలుగు ) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలోలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం శ్రీశైల మహాక్షేత్రంలోని గంగాధరమండపం నుండి నంది సర్కిల్ వరకు 1500 మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, శ్రీశైలనియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం కార్యక్రమములో యోగాను చేయించారు. ప్రముఖ సంస్కృత పండితులు డా. దీవి హయగ్రీవాచార్యుల వారు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సంప్రదాయ నృత్యంతో యోగా కార్యక్రమం నిర్వహించబడింది. చిరంజీవి గంధవళ్ళ రాధా రమణి గణపతి ప్రార్థన, సరస్వతి ప్రార్థన, శివస్తోత్రాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 21 నుంచి జూన్ 21 వ తేదీ వరకు నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలలోని అయిదు పర్యాటక ప్రదేశాలలో యోగ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన మేరకు శనివారం ఇలకైలాస సన్నిధిలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 1500 మందితో యోగ నిర్వహించుకున్నామన్నారు. ఇందులో భాగంగానే జూన్ 7వ తేదీ మహానంది దేవస్థానంలో, 13వ తేదీ బెలుంగుహలు, 18వ తేదీన అహోబిలం, 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంపులో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలలో యోగ శిక్షకులను తయారుచేసి జిల్లా వ్యాప్తంగా 8 లక్షల మందికి యోగ నేర్పించి, అంతర్జాతీయ యోగా కార్యక్రమములో పాల్గొనేందుకు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2014లో ఐక్యరాజసమితి భారతదేశంలో పుట్టిన యోగాను జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి వరకు 170 దేశాలలో యోగ ప్రక్రియలను అవలంభిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా దినచర్యలో భాగమై ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు చిహ్నం కావాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఈశాన్య భాగమైన శ్రీశైలమహాక్షేత్రంలో మొట్టమొదటి యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. నాట్యానికి, యోగానికి అధిదేవుడు పరమశివుడేనని, శివసన్నిధిలో యోగాభ్యసనాలు చేస్తే భగవంతుడి నిండైన ఆశీస్సులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. యోగాగురువు యోగాంశాలను వివరిస్తూ అందరిచేత యోగాసనాలు చేయించడం సంతోషదాయకరమని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, బాధల నుండి విముక్తి, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ యోగసాధన ద్వారా పొందవచ్చునని తెలిపారు. యోగా వలన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎన్నో మంచిఫలితాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈనెల 16వ తేదీన నంద్యాల పట్టణంలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులు, సిబ్బందిచే యోగాసనాలు అభ్యసించేందుకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 75 సంవత్సరాలు నిండిన వృద్ధులకు కూడా మూడు ప్రదేశాలలో యోగాసనాలు చేయించేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జూన్ 21వ తేదీన దాదాపు 8 లక్షల మందితో యోగ కార్యక్రమంలో భాగస్వాములు చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నెలరోజులపాటు యోగ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శ్రీశైల క్షేత్రంలో యోగ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేశామన్నారు. యోగాచార్యులు 1500 మంది అభ్యాసకులకు చక్కగా యోగా నేర్పించారన్నారు. యోగ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరు ప్రతీరోజు అరగంట సమయం కేటాయించి యోగా చేసి ఆయుషును పెంచుకోవాలన్నారు. తాను కూడా ప్రతీరోజు యోగాభ్యసనాలు నిర్వహించి ఆయుషును పెంచుకుని ప్రజలకు మరిన్ని సేవలను



అందించేందుకు కృషి చేస్తానన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ మాట్లాడుతూ యోగా కార్యక్రమంలో నిర్వహించే యోగా ప్రక్రియను అనుసరించాలని సూచించారు. జూన్ 21వ తేదీ నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవానికి జిల్లా తరుపున అత్యధిక మంది యోగాభ్యసనాలు చేసేందుకు అన్నిస్థాయిల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. ఈ మెగా యోగాంధ్ర కార్యక్రమములో పాల్గొన సాధకులకు అభినందించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, స్థానిక శాసనసభ్యులు పర్యాటక ప్రదేశాలలో మొదటి యోగ కార్యక్రమాన్ని శ్రీశైలదేవస్థానములో నిర్వహించడానికి అవకాశం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు. యోగా అనేది మన సంస్కృతిలో అనాదిగా ఆచరణలో ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయన్నారు. శాసనసభ్యులు సూచించినట్లుగా దేవస్థానం తరుపున యోగా శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతీరోజు కూడా సిబ్బందికి, స్థానికులకు మరియు యాత్రికులకు యోగాపై శిక్షణను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా యోగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం ప్రతి ఆసనానికి వివరణ ఇస్తూ యోగాపరమైన అంశాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగావలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అభ్యాసకులచే యోగాసనాలు చేయించారు. శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం మొదలైవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని తెలిపారు. కార్యక్రమములో సూక్ష్మవ్యాయమం, వృక్షాసనము, వక్రాసనము, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధహలాసనము, శలభాసనము, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. చివరగా శాంతిమంత్రాలతో ఈ యోగా కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమములో పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, శివసేవకులు, స్థానిక చెంచు గిరిజనులు, యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

# నికోటిన్ చక్రబంధం నుంచి బయటపడండి..

**పొగాకు, గుట్కా, ఖైనీకి దూరంగా ఉండండి..**
**యోగాంధ్ర క్యాంపెయిన్ సద్వినియోగం చేసుకోండి..**
**ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం..**
**పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం..**
**జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ.**



ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు ఊపిరితిత్తులు, క్యాన్సర్ వ్యాధులకు కారణమైన పొగాకు, గుట్కా, ఖైనీ వంటి మత్తుపదార్థాల నుండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేసి పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణలో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పొగాకు వల్ల కలిగే నష్టాల పై ముద్రించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వినియోగంతో మన శరీరంలోని అన్ని అవయవాలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులు దెబ్బతినడమే కాకుండా క్యాన్సర్‌తో పాటు పక్షవాతము, అంధత్వము, రక్తనాళాలు గట్టిపడటం వంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉదన్నారు. ఇప్పటికే పొగాకు, దూమపానం వంటి అలవాట్లు ఉన్నవారు తమ అలవాట్ల నుండి విముక్తి యోగాతో సాధ్యపడుతుందన్నారు. నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర క్యాంపయిన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దన, ప్రాణ, మాన హానికి కారణమవుతున్న పొగాకు, మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు స్వరా?ంధ్ర 2047 విజన్ లక్ష్యం సాధనలో భాగంగా ఆరోగ్య కర సామాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలన్నారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరపకూడదనే నిబంధనను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువతీ యువకులు పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యామోహంలో పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో పొగాకు దుష్పలితాల అంశంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పొగాకు ఉత్పత్తుల అలవాటు పడిన వారు మానుకునేందుకు జిల్లా ఆసుపత్రిలోని డి%--%అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కోట్పాయాక్ట్ జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు స్థానికంగా పొగాకు నిషేద ఉత్పత్తుల అమ్మకాలు జిల్లాలో జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేను సైతం ఎన్టిఆర్ జిల్లాను పొగాకు రహిత జిల్లాగా మారుస్తానని... సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో సంతకం చేసి సంచార అవగాహన వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం నేను నా జీవితములో పొగాకు, ఇతర ఉత్పత్తులను వాడను, నేను నా పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగం నుండి రక్షించేందుకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం, డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో%--%ఆర్డినేటర్ అరవ రమేష్, నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబి, ప్రొగ్రాం మేనేజర్ శేఖర్, కోఆర్డినేటర్ జాకబ్ రాజు పాల్గొన్నారు.

# యోగాతో అన్నదాతకు ఆరోగ్య సిరుల పంట



**- యోగా, ధ్యానంతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం**
**- బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో విజయవంతంగా రైతున్నల థీమ్ యోగా**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకొని ఆరోగ్య సిరుల పంటను పొందేందుకు యోగా, ధ్యాన సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన రైతన్నల థీమ్ యోగా యోగా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని రైతులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి చొరవతో భారతీయ వారసత్వ సంపద అయిన యోగా అనేక దేశాలకు చేరువ అయిందని.. ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు 2015, జూన్ 21న జరిగాయని, ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రత్యేక వేడుకలు మన రాష్ట్రంలోని విశాఖలో జరగనుండటం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందని, వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని యోగాను జీవితాంతం ఆచరించాలని సూచించారు. రైతన్నలు తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం పరిపుష్టమవుతుందన్నారు. ధ్యాన సాధన, ప్రాణాయామం వంటి వాటిని ఆచరించాలని డిల్లీరావు సూచించారు. 11వ రోజు అన్నదాతలతో యోగాంధ్ర విజయవంతం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాంధ్ర మాసోత్సవాల్లోని 11వ రోజు కార్యక్రమాన్ని అన్నదాతలతో



కలిసి నిర్వహించడం చాలా ఆనందం కలిగించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హలమే బలమై స్వేదం చిందించి సేద్యం చేసే అన్నదాతలు దేహ దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను చేకూర్చే యోగాకు చేరువకావాలని సూచించారు. యోగాంధ్రలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో థీమ్ యోగా కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, రైతులు తదితరులు హాజరయ్యారు

# పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు ఆగిరిపల్లి లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఆగిరిపల్లిలో శనివారం సచివాలయ సిబ్బంది చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆకస్మిక పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పలువురికి పెన్షన్లు మంత్రి పార్థసారధి అందజేశారు. ఏలూరు జిల్లాలో 2,58,804 మంది ఫించన్ దారులకు రూ. 113.00 కోట్లు విడుదల.. జూన్ నెల పెన్షన్ ఒక రోజు ముందుగానే పంపిణీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం టిడిపి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు

# గూడూరు పట్టణంలో బాలుర, బాలికల పోస్ట్ మెట్రిక్ సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి.

**ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్**



గూడూరు పల్లె వెలుగు మే 31 భారత విద్యార్థి ఫెడరేషన్ గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మీడియాను ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్, జిల్లా బాలికల కన్వీనర్ కె.సంయుక్త, జిల్లా కమిటీ సభ్యులు ఖాజా మాట్లాడుతూ గూడూరు పట్టణంలో బాల, బాలికలకు ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు హాస్టల్ వసతి లేక సొంత గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. రోజు విద్యార్థులు కాలేజీ సమయానికి రావాలన్నా బస్సులు ఉండడం లేదు. తల్లిదండ్రులు వలసలకు వెళితే తినడానికి కూడా ఇబ్బంది కలుగుతున్న విద్యార్థులు గూడూరులో చాలామంది ఉన్నారు. అందుకోసమే గూడూరు పట్టణంలో సంక్షేమ వసతిగృహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి మెరుగైన అవకాశాలు ఉంటాయని భావిస్తున్నాము. ప్రభుత్వ అధికారులు విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని హాస్టల్ వసతిని కల్పించాలని కోరుకుంటున్నాము.

# పేదల గౌరవప్రద జీవితానికి ఎన్‌టీఆర్ భరోసా



**- పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పెన్షన్ల పంపిణీ**
**- సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని.. స్వరా?ంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాలను ప్రభుత్వం అమలుచేస్తున్నట్లు రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం సీసీఎల్ఏ, ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ జూన్ 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31న శనివారమే పెన్షన్లు అందించడం జరుగుతోందని.. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషిచేస్తున్నట్లు జయలక్ష్మి వివరించారు.

పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎన్‌టీఆర్ జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి శనివారం విజయవాడ అర్బన్, సత్యనారాయణపురంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకోవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, పెన్షన్ సమాయానికి అందుతోందా? అని అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ లెక్చరర్ కు సన్మానం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు : బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్ర లెక్చరర్ గా పనిచేస్తున్న రామ సుబ్బారెడ్డి పదవీ విరమణ సందర్భంగా తోటి లెక్చరర్లు శనివారం ఆయనను సన్మానించారు. రామ సుబ్బారెడ్డి కళాశాలలో గత 13 సంవత్సరాలుగా గణిత లెక్చరర్ గా పని చేస్తూ తోటి లెక్చరర్ల మన్ననలను ప్రేమాభిమానాన్ని పొందారు. ప్రస్తుతం సెలవు రోజులు ఉన్నప్పటికీ తోటి లెక్చరర్ పై ఉన్న అభిమానంతో అందరూ కళాశాలకు తరలివచ్చారు. ప్రిన్సిపాల్ వెంకట్ నారాయణ తో పాటు లెక్చరర్లు రఘునాథరెడ్డి, నజీరుద్దీన్ శివరామకృష? చారి,సురేష్ కుమార్, గీతావాణి, జయమ్మ ప్రసాద్ మెయినుద్దీన్ ఖాన్ తదితరులు పాల్గొని రామసుబ్బారెడ్డిని శాలువాలతో పూలమాలలతో సన్మానించి సత్కరించారు. తనకు జరిగిన సన్మానం పట్ల తోటి లెక్చరర్లకు ప్రిన్సిపాల్ కు పదవీ విరమణ పొందిన గ్రామ సుబ్బారెడ్డి కృతజ్ఞతలను తెలియజేశారు



# ధూమపానం వద్దు జీవితమే ముద్దు



## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**శిరివెళ్ళ:- పల్లె వెలుగు.** మే 31వ తేదీ శనివారం నాడు స్థానిక ఆసుపత్రి నందు డాక్టర్ ముఖేష్ మరియు డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన సమావేశం తదనంతరంర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ధూమపానం చేయటం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరము ప్రజలకు పొగాకు వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కలిగించేందుకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మే 31వ తేదీన ధూమపాన వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తుందని తెలిపారు . ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల ప్రభుత్వాలు సిగరెట్ తాగటం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు ప్రతి సంవత్సరము ఇండియాలో సగటున 1.35 మిలియన్ల మంది పొగాకు ఉత్పత్తులను వాడడం వలన మరణిస్తున్నారని, సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ అంటే ఇతరులు తాగిన పొగను పీల్చేవాళ్ళు 13 లక్షల మంది మరణిస్తున్నారని తెలిపారు. పొగ తాగే అలవాటు ఉన్నవారు క్యాన్సరు ఊపిరితిత్తులు మరియు గుండె సంబంధిత వ్యాధులు రక్తపోటు డిప్రెషన్ లాంటి వ్యాధుల బారిన పడతారన్నారు. పొగాకు వినియోగంలో భారతదేశం ప్రపంచ దేశాల్లో రెండవ స్థానంలో ఉందని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు గర్భవతులు వృద్ధులు మరియు దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులు ఇతరులు తాగిన పొగను పీల్చుకొని ఎక్స్పోజ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా చర్యల్లో భాగంగా పబ్లిక్ ప్లేస్ లో పొగ తాగే నిషేధము పొగాకు ఉత్పత్తుల ప్రకటన నిషేధము పాఠశాలలో కళాశాలలో బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధము అమలు చేస్తున్నారన్నారు. చికిత్స విషయానికి వస్తే డాక్టర్ల పర్యవేక్షణలో నికోటిన్ ప్యాచెస్ ను ఉపయోగించడం గ్రూపు కౌన్సిలింగ్ నిర్వహించడం డిఅడిక్షన్ సెంటర్లకు పంపించి పొగాకు ఉత్పత్తులను మాన్పించడం చేయాలన్నారు. తదనంతరము సిబ్బంది మరియు ప్రజలచే పొగాకు వినియోగించనని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పొంగూరు గ్రామంలో విక్షిత్ క్రిషి సంకల్ప అభియాన్

**మర్రిపాడు మే 31పల్లె వెలుగు :** మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు ఆధ్వర్యంలో విక్షిత్ క్రిషి సంకల్ప అభియాన్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరి పరిశోధన కేంద్రం హైదరాబాద్ నుంచి వచ్చిన డా. నాగేశ్వర రావు భూసార పరీక్షలో గల ఆధునిక పద్ధతుల గురించి క్లుప్తంగా రైతులకు వివరించడం జరిగింది. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని తదనుగుణంగా ఎరువుల యాజమాన్యం పాటించాలని తెలిపారు. వ్యవసాయ పరిశోదన కేంద్రం, పొదలకూరు శాస్త్రవేత్త డా. ప్రసన్న రాజేష్ విత్తన ఉత్పత్తి గురించి మరియు మినుము పెసర సాగులో మెళుకువలు గురించి వివరించడం జరిగింది. కె.వి.కె శాస్త్రవేత్త డా. విజయ్ కుమార్ నాయక్ బొప్పాయి, నిమ్మ మరియు పోగకులో పురుగులు, తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా విక్షిత్ క్రిషి సంకల్ప అభియాన్ లో భాగంగా పందుల పిచికారి డ్రోన్ గురించి వివరించడం జరిగింది. మండల ఉధ్యాన అధికారి రాజశేఖర్ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న పథకాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఇందులో భాగంగా కె .వి.కె. నెల్లూరు వారు రైతులకు నిమ్మ, బొప్పాయి, మినుము పంటలకు సంబంధించి కరపత్రాలను రైతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.పి. టి.సి. చిన్న కొండా రెడ్డి, పొంగూరు గ్రామ ఉప సర్పంచ్ శివ ప్రసాద్, గ్రామీణ వ్యవసాయ సహాయకులు పెంచలయ్య మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# నల్లమల అడవి ప్రాంతంలో వజ్రాల అన్వేషణ..



## వజ్రం వరించేనా.. అదృష్టం కలిసొచ్చేనా..!

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతంలో వజ్రాల అన్వేషణకు ప్రజలు తరలివస్తున్నారు. గత కోన్ని రోజుల వర్షాలు కురవడంతో ప్రకాశం,కృష?, గుంటూరు, నంద్యాల తదితర జిల్లాలకు చెందిన ప్రజలు తరలివచ్చి వజ్రాలను అన్వేషిస్తున్నారు.వర్షం పడగానే ఏదో ఒక వజ్రం దొరుకు తుందని, దాంతో లక్షాధికారులు కావొచ్చనే ఉద్దేశంతో అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు.ఎన్నో ఏళ్లకు పైగా ఇక్కడ వజ్రాల కోసం అన్వేషణ జరుగుతోంది.దీంతో ఇక్కడ వజ్రాల వేట నిరంతరం కొనసాగుతోంది. ప్రతీ ఏటా పిల్లా పాపాలతో ఇక్కడికి వచ్చి, కొన్ని రోజుల పాటు ఉంటారు. వజ్రాల వేట పూర్తవగానే వెళ్లిపోతారు. అధిక సంఖ్యలో వజ్రాలు వెతుకునేందుకు వస్తున్నారు. ఒక్కటైనా వజ్రం దొరక్కపోతుందా అని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడే తలదాచుకుంటున్నారు. అక్కడే వంట చేసుకుని తింటూ రోజుల తరబడి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు వజ్రాల వేట సాగుతోంది. ఒక్క వజ్రం దొరికితే తమ తలరాత మారిపోతుందన్న ఆశతో వజ్రాలు వెదుకుతున్నారు. రంగు రాళ్లు కనిపిస్తే వెంటనే, అది వజ్రమా కాదా అని పరిశీలిస్తుంటారు. ఇక్కడ వజ్రాలు దొరుకుతాయి అనే ప్రచారంతో ప్రజలు వస్తుంటారు. ఆంజనేయపురం గ్రామంలో కొందరు అద్దెకి ఇల్లను తీసుకొని, అక్కడే ఉంటూ వజ్రాల కోసం అన్వేషిస్తుంటారు. దేవుడి దయ ఉంటే ఒక్క వజ్రం దొరికిన జీవితం మారిపోతాయని, అక్కడికి వజ్రాల అన్వేషణకు వచ్చిన ప్రజలు తెలిపారు.



# నంద్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని దశల వారి ఆందోళనలు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** జూన్ 2వ తారీకు నంద్యాలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ వచ్చి ఇంటి స్థలాలకు అర్జీలు పెట్టిన వారి తరఫున అధికారులతో మాట్లాడడం జరుగుతుంది . కనుక అర్జీదారులు అందరూ జూన్ రెండవ తారీకు ఉదయం 10 గంటలకు టేక్కే మార్కెట్ యార్డ్ దగ్గరికి రావాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, నందమూరి నగర్ అర్జిదారులతో, సిపిఐ సీనియర్ నాయకులు సలాం ఖాన్ విసి కాలనీ అర్జీదారులతో , మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి విశ్వ నగర్ అర్జీదారులతో, సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్ వివేకానంద కాలనీ అర్జీదారులతో , మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ బాలాజీ కాంప్లెక్స్ అర్జీదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి చెప్పడం జరిగిందని అన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను ఆకస్మికముగా తనిఖీ చేసిన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.



**పల్లె వెలుగు నంద్యాల.** పాణ్యం సమీపంలోని బనగానపల్లె, పాణ్యం రోడ్డులో వద్దెల వాగుపై కొనిదేడు వద్ద జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మిక మగ తనిఖీ చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి, అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజా రవాణాకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి అలైన్ మెంట్ ను చెక్ చేసి, అధకారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పలు సూచనలు చేశారు . వచ్చే వర్షాకాలంలోపు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అదే సమయంలో నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మంత్రి సూచించారు.

# ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడుతున్న 7 మంది అరెస్టు

## కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ 91 లక్షల నగదు స్వాధీనం, 7 మొబైల్ ఫోన్ లు సీజ్ చేసిన ... ఆదోని ఒకటవ పట్టణ పోలీసులు.

**ఆదోని ప్రతినిధి, పల్లె వెలుగు** గత నెలలో జరిగిన జిల్లా ఎస్పీ నేర సమీక్ష సమావేశంలో బాగంగా చాలామంది యువకులు క్రికెట్ బెట్టింగ్ ను ఆన్ లైన్ లో ఆడుతూ, బెట్టింగ్ కు వ్యసనపరులుగా మారి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అప్పులు చేసి మరీ, ఆ అప్పులు తీర్చలేకఇంట్లో తల్లితండ్రులకు చెప్పుకోలేక , తమ భవిష్యత్తు పై వారి తల్లి తండ్రులు పెట్టుకున్న ఆశలను అడియశలు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుచున్నాయని బెట్టింగ్ ను ఎలాగైనా అరికట్టాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు, ఆదోని డిఎస్పి శ్రీ %వీ%. హేమలత సూచనల మేరకు ఆదోని %×%టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన %ఖ%. శ్రీ రామ్ మరియు స్టేషన్ సిబ్బంది రాబడిన సమాచారము మేరకు 18.05.2025 వ తేదీన సాయంత్రం 03.30 గంటలకు వాల్మీకి నగర్ లోని వాల్మీకి గుడి కి ఎదురుగా మొబైల్ ఫోన్ లలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేసి ఎస్. ఆర్.నాగరాజును అదుపులోనికి తీసుకోగా మిగిలిన ముద్దాయులు పారిపోయారు అతని నుండీ నగదు 50,000 వేల రూపాయలను స్వాదీన పరచుకుని ఆదోని 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నంబర్ 79/2025 %బ/o 318(4),61(2),111,112(2) తీ/ష 3 (5) దీచీూ ఖఅఀ ూవఏ 9(1) ాూా +ఖఎఅఅస్త్ర ాూఏ (జతీఅఏివ దీవ్అఅస్త్ర%) కేసు నమోదు చేయడమైనది. తదుపరి టెక్నాలజీ ఆధారంగా దొరికిన సమాచారం మేరకు %జ× ఖ%. శ్రీ రామ్ గారు మరియు సిబ్బంది కలిసి కర్నూలు, హైదరాబాదు, ఒంగోలు,చిలకలూరు పేట, బెంగళూరు సిటిలలో తిరిగిచివరకు 30.05.2025వ తేదీన మద్యాహ్నం 11.30 గంటలకు ఆదోని టౌన్ లోని ఎల్లమ్మ కొండ లోని మర్రి చెట్టు దగ్గర 7 మంది క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 07 మొబైల్ ఫోన్ లు మరియు నగదు 91,00,000 లక్షల రూపాయలను స్వాదీనపరచుకోవడమైనది. ముద్దాయుల నుంచి స్వాదీనపరచుకున్న వాటి వివరాలు:-

1. %=o%.91,00,000 లక్షల నగదు. 2. 07 మొబైల్ ఫోన్ లు అదుపులోనికి తీసుకోబడిన ముద్దాయి ల వివరాలు :-

1. మసీదుపుర ఇస్మాయిల్ ఏ ఇస్మాయిల్, వయసు 44 సం .లు, తండ్రి%వీ%. నజీర్ అహమ్మద్, మసీదుపుర, ఆదోని టౌన్ 2. బోయ మహానంది వయసు 55 సం .లు, తండ్రి పేరు %ాఫ్వ% రామన్న, బోయగేరి, ఆదోని టౌన్ 3. బోయ రమేశ్, వయసు 26 సం .లు, తండ్రి పేరు బోయ మహానంది, మరాటి వీధి, ఆదోని టౌన్. 4. %ా%. రాజేష్, వయసు 38 సం .లు, తండ్రి పేరు ఎస్. సంజీవ రెడ్డి, గౌరీబిధనూర్, చిక్కబళ్లాపూర్, కరా?టక, ప్రస్తుత నివాసము పురువంకర, %జ ఎశ్రీశీఎని --% 302, యలహంక, మదర్ డైరీ, బెంగళూరు సిటి. 5. చుండి శ్రీనివాస రావు ఏ నాయుడు, వయసు 48 సం .లు, తండ్రి పేరు %ాఫ్వ% శ్రీరాములు, ఎద్దులూరిపాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ఒంగోల్ జిల్లా, ప్రస్తుతం నివాసం మంగమూరు రోడ్, ఒంగోల్ టౌన్. 6. అడ్డాల కల్యాణ్, వయసు 33 సం, తండ్రి పుల్లయ్య, సత్యనారాయణపురం, ఒంగోల్ టౌన్, 7. రఘు ఆచారిఅయిజ, ప్రస్తుతం హైదరాబాద్.




**ముఖ్య గమనిక...** వీరు ఆడుతున్న క్రికెట్ బెట్టింగ్ యాప్స్ 1. నేషనల్ ఎక్స్చేంజ్ 9 2. రాధే ఎక్స్చేంజ్ , 3. వజ్రా ఎక్స్చేంజ్, 4. నేషనల్ 777, 5. మోర్ ఎక్స్చేంజ్ ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి సాంకేతికత సహాయంతో క్రికెట్ బుకీలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరచిన ఆదోని డిఎస్పీ హేమలత గారిని , ఆదోని ఒన్ టౌన్ సిఐ శ్రీరామ్ , ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మునిస్వామి, రంగస్వామి, ఏకవీర, ఫక్కీరప్ప, హుస్సేన్ భాషాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎన్టీఆర్ పెన్షన్ భరోసా..పేదవారికి ఆసరా..



**మహానంది, పల్లె వెలుగు** ఎన్టీఆర్ పెన్షన్లు భరోసాగా ఉండి, పేదవారికి ఆసరా ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం వేకువ జాము నుంచే ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, అధికారులు, లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, పేదవారికి ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో, ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పేరిట వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ నగదును అందజేస్తున్నారని తెలిపారు.

# రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు ఇవ్వాలి సిపిఎం డిమాండ్




**గూడూరు పల్లె వెలుగు మే 31** గూడూరులో సిపిఎం ప్రాంతీయ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రాంతీయ కార్యదర్శి జె మోహన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ హాజరై ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమైన కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు వ్యవసాయ పరికరాలు ఇప్పటివరకు అందించలేదని, వెంటనే అందించాలని అన్నారు, అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఇప్పటికైనా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని, అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఎనిమిది వారాల బిల్లులు పడనందన ఉపాధి కూలీలు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఉపాధి కూలీల బిల్లులు చెల్లించి తిండి పెట్టమంటే జూన్ 20 తేదీన జరిగే యోగా డే పేరుతో ఉపాధి కూలీలను రిజిస్ట్రేషన్ చేయించడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటని ఇప్పటికైనా ఉపాధి కూలీల ఎనిమిది వారాల బిల్లులు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు అదేవిధంగా గూడూరు ను నగర పంచాయతీ చేసి ఉపాధి హామీ పథకాన్నిఎగనామం పెట్టారని గూడూరులో దాదాపు 80 శాతం మంది పేద ప్రజలు వ్యవసాయంపై ఆధారపడుతూ జీవిస్తున్నారని,గూడూరు గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు వేల మంది కార్మికులు ఉపాధి హామీ పథకానికి వెళ్లే వారని అటువంటి గూడూరూ ను ఎవరి ప్రయోజనాల కోసం నగర పంచాయతీ చేశారు తెలియదు గాని నగర పంచాయతీ అయినప్పుడు నుండి గూడూరు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఉపాధి హామీ పథకాన్ని తొలగించడంతో గూడూరు పట్టణంలోని పేద ప్రజలు వేసవికాలంలో పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గూడూరు పట్టణానికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గూడూరు పట్టణాన్ని అభివృద్ధికి తోడ్పడాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు దానమన్న మద్దిలేటి కొమ్మురాజు తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు

**సి బెళగల్ పల్లె వెలుగు మే 31** సి బెళగల్ మండల పరిధిలోని కంబదహాల్ రైతు సేవ కేంద్రం నందు శనివారం కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రత్తి,మిరప,ఉల్లి పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.అలాగే ప్రత్తి విత్తనాలు నాటేటప్పుడు విత్తన శుద్ధి చేసుకోవాలని మరియు సాలుకు సాలుకు మూడు అడుగుల దూరం మొక్కకు మొక్కకు అడుగు దూరంలో నాటుకోవలని అన్నారు.అ నిజంగా కంది పంటలో స్వల్పకాలిక రకాల గురించి మరియు దీర్ఘకాలిక రకాల గురించి రైతులకు తెలియజేశారు.అలాగే కర్నూల్ సబ్ డివిజన్ జన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సాలురెడ్డి మాట్లాడుతూ ఒకే పంట కాకుండా అంతర పంటలు వేసుకోవాలని తద్వారా ప్రధాన పంటకు అయ్యే ఖర్చును అంతర పంటల ద్వారా సమకూర్చుకోవాలని అన్నారు.అలాగే పీఎండిస్ కిట్ ను రైతులకు అందజేశారు.అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానంలో వేసిన పిఎండిస్ పంటను చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శివకృష?, డిఆర్సి ఏడీఏ గిరీష్,మండల వ్యవసాయాధికారి మల్లేష్ కుమార్,వీహెచ్ఏ శశిదేవి తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ పాత నగరం ఏం పాపం చేసింది: అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ఎదుర్కొంటున్న పలు సమస్యల పట్ల మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "పాతబస్తీ ఏం పాపం చేసింది?" అంటూ ప్రభుత్వ అధికారుల తీరును, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నించారు. పాతనగరంలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని, సరైన నివాస వసతులు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పాతబస్తీలో నెలకొన్న పరిస్థితులపై ఒవైసీ మాట్లాడుతూ, "పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో రోజురోజుకూ పరిస్థితులు దారుణంగా మారుతున్నాయి. ఇరుకైన రహదారులు, భారీ ట్రాఫిక్‌తో వాహనదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా, అధిక ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల్లో కూడా సిగ్నల్ లైట్లు పనిచేయడం లేదు. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు" అని అసహనం వ్యక్తం చేశారు. రోడ్ల వెంట చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని ఖాళీ చేయిస్తున్నారని అసదుద్దీన్ ఆరోపించారు. "ఇలాంటి చిరు వ్యాపారాలపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. వారికి ఉపాధి దూరం చేస్తే దోపిడీలు, దొంగతనాలు పెరిగే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, తక్షణమే ఒక నిర?యం తీసుకోవాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. పాతబస్తీ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఒవైసీ డిమాండ్ చేశారు. వరుస అగ్నిప్రమాదాలు, నివాస సమస్యలు, పారిశుధ్య లోపం వంటి అంశాలపై తక్షణమే దృష్టి సారించాలని ఆయన కోరారు.

# హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలి

## జిల్లాలో లక్ష మొక్కలు నాటాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు**.....హరితాంధ్ర లో భాగంగా జూన్ 5 వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శనివారం తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితాంధ్ర కార్యక్రమంలో జిల్లా లో ఒక లక్ష మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.. అటవీ శాఖ అధికారులు మొక్కలను అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాలనీలు , కొండ ప్రాంతాలు, నీటి సమూహాలు , పార్కులు , కార్యాలయాలు, ఫారం పాండ్స్ తదితర అన్ని ప్రదేశాలలో మొక్కలు నాటాలని ఆదేశించారు. భాగంగా గార్గేయపురం నగరవనం లో నిర్వహించాలని ఆదేశించారు. మామిడి , సపోటా , దానిమ్మ , జామ , నేరేడు తదితర పండ్ల మొక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్యామల, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, మెప్మా పీడీ నాగ శివలీల, ఫారెస్ట్ రేంజ్



ఆఫీసర్ లు తేజశ్రీ , విజయకుమార్ , సోషల్ ఫారెస్ట్ అధికారులు,ఆదోని ,ఎమ్మిగనూరు ,గూడూరు మున్సిపల్ కమిషనర్లు , హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు రాబోతున్నాయి అప్రమత్తంగా ఉండండి

### తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ పలు సూచనలు సలహాలు.



**మర్రిపాడు మే 31 పల్లె వెలుగు** వాతావరణంలో మార్పుల కారణంగా రాబోవు రెండు మూడు రోజులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురవబడునని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.ఈ భారీ వర్షాలు కురియునప్పుడు అధిక నీటి ప్రవాహము సంభవించడం వలన వాగులు,వంకల,చెరువులు మరియు నీటి కుంటలు పొంగి పొర్లి ప్రవహింస్తూ లోటట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉన్నదని..కావున ప్రతి ఒక్క గ్రామ రెవెన్యూ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది వారి వారి ప్రధాన కార్యస్థానంనందు ఉండి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ప్రాణ మరియు ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మర్రిపాడు తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రెవిన్యూ మరియు సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ వర్షం పడే సమయంలో పిడుగులు అనే అవకాశం ఉన్నందున రైతులు మరియు పశువుల కాపరులు పొలాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. వర్షం పడే సమయంలో పశువులను కరెంటు స్తంభాలకు కట్టి వేయకుండా సురక్షిత ప్రాంతాలలో చేర్చాలని.. లోతట్టు ప్రాంతాల వాసులను ముందు గుర్తించి జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. సచివాలయ సిబ్బంది వారి సచివాలయాల పరిధిలో అందుబాటులో ఉంటూ వాతావరణ మార్పుల వలన జలు బు దగ్గు మరియు జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామస్థాయి ఏ.ఎన్.ఎంలు మరియు ఆశ కార్యకర్తలు అందుకు తగిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని అంటూ పలు సూచన సలహాలు తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తెలుపుతూ.. అదేవిధంగా తాహసీల్దార్ కార్యాలయం వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం అయినదని 917705 04912, 7671871710 నంబర్లకు అత్యవసర సమయంలో సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

## శివాలయం, శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు గౌరు జనార్ధన్ రెడ్డి..



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలం, కరిమద్దెల గ్రామంలో శివాలయం మరియు శ్రీ క ృష? మందిరం విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో హాజరై, ప్రత్యేక పూజలు చేసిన పాణ్యం నియోజకవర్గ%శీ% ఎమ్మెల్యే కుమారుడు గౌరు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరము ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు గ్రామ నాయకులు టిడిపి కార్యకర్తలు ఆయనకు అపూర్వ స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం గ్రామ నాయకులతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కత్తి శివారెడ్డి , ఈశ్వర్ రెడ్డి. పంటదీలిప్ కూమార్ రెడ్డి, గడివేముల మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, యువనాయకులు,, మరియు కె రామక ృష? యాదవ్ కుటుంబ సమేతంగా టిటిడి మరియు షిరిడి సాయి బాబా, పుస్తకలను బహుకరించి, షాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గడివేముల ఎస్ఐ సి సి నాగార్జున రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహం ప్రతిష్టను జయప్రదం చేయండి



**నంద్యాల ప్రతినిధి. మే 31 . (పల్లె వెలుగు ):**తొలితరం స్వాతంత్ర సమరయోధుడు శ్రీ వడ్డే ఓవన్న విగ్రహం ప్రతిష్ట అందరూ ఐకమత్యంతో విజయవంతం చేయాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ శనివారం అన్నారు. వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో వడ్డెర సంగం కార్యాలయము నందు జూన్ రెండవ తేదీ వడ్డే ఓబన్న విగ్రహం ప్రతిష్టను ధర్మవరం పట్టణంలోని సిరి పెన్షన్ ఆఫీసు నందు రెండవ తారీకు జూన్ సోమవారం నాడు ఉదయం 9 గంటలకు కుల సోదరులు సోదరీమణులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.తొలి స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశం నుంచి బ్రిటిష్ పాలకులను తరిమి వేయడానికి దాదాపుగా వందల సంఖ్యలో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసినటువంటి తొలి స్వాతంత్ర తరం సమరయోధులు వడ్డే ఓబన్న ని తెలిపారు. అటువంటి గొప్ప నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర వంశంలో పుట్టడం చాలా గౌరవ కరువమని తెలిపారు.ఆయన ఆశయాలను అందరూ కలిసి పోరాటాలు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర సోదరీ సోదరీమణులు ధర్మవరంలో ఉన్నటువంటి మరియు ప్రజా సంఘాల నాయకులు అందరూ కూడాపాల్గొనివడ్డే ఓబన్న విగ్రహం ప్రతిష్టను జయప్రదం చేయాలని వారు అందరినీ కోరారు

## ఎన్టీఆర్ పెన్షన్ భరోసా అవ్వ తాతలకు ఆసరా.



**గడివేముల, పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల మండలం బిలకలగూడూర్ గ్రమంలో ఎన్టీఆర్ పెన్షన్లు భరోసాగా పేదవారికి ఆసరా ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.గడివేముల మండలం అన్ని గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ గ్రామంలో సచివాలయ సిబ్బంది ఉదయం నుంచే ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, అధికారులు, లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు మాట్లాడుతూ. ప్రతి నెలా ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, పేదవారికి ఆసరాగా ఉంటుందని తెలిపారు. జూన్ నెల ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో, ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పేరిట వ ృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ నగదును అందజేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమలో బిలకలగూడూరు గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ ఎస్. ఏ. రఫిక్, టీడీపి గ్రామ అధ్యక్షుడు. సిరిపి రెడ్డి రమణ రెడ్డి. మాజీ ఎంపీటీసీ.భాస్కర్,మరియు బిలకలగూడూరు గ్రామ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## చెక్కునత్తం పంచాయితీలో పెన్షన్ పంపిణీ

### రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు, మే 31 :** కుప్పం నియోజకవర్గం, చెక్కు నత్తం పంచాయతీలో గౌడప్పనూరు, కొత్తూరు, కనమ పచార్లపల్లి, పైచెక్కునత్తం, గోపాలప్ప కొట్టాలు తదితర గ్రామాలలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఇంటింటి కెళ్ళి పెన్షన్ శనివారం పంపిణీ చేశారు. చెక్కునత్తం మణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందే పెన్షన్ ఇవ్వడం సంతోషకరమన్నారు. ప్రజలకు ఇంకా అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. అనంతరం పెన్షన్ లబ్ధిదారులు చెక్కునత్తం మణి ను అభినందించారు ఆయనతోపాటు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పెన్షన్ లబ్ధిదారులు ఒకరోజు ముందుగానే పెన్షన్ను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కృష్ణ మందిరం విగ్రహ ప్రతిష్ట పూజ





**పాణ్యం. మే 31 . (పల్లె వెలుగు):**గడివేముల మండలం, కరిమద్దెల గ్రామంలో శివాలయం మరియు శ్రీ క ృష? మందిరం విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో హాజరై, ప్రత్యేక పూజలు పాణ్యం నియోజకవర్గ%శీ% యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి కి ప్రత్యేక పూజులు చేశారు. కె రామక ృష? యాదవ్ , సతిమణి ,కె భాగ్యలక్ష్మి, కె మనిష్ వెంకట్,కుటుంబ సమేతంగా టిటిడి పుస్తకం మరియు షిరిడి సాయి బాబా, పుస్తకలను బహుకరించి, షాలువలతో సన్మానం చేశారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదినా ఇంటి స్థలాలు ఏవీ

### సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో వెనుకబడ్డ కూటమి ప్రభుత్వం . ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 31** మహా కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం కావస్తున్న ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానం మేరకు పట్టణాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలాలు ఏవి అంటూ ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) పట్టణ కార్యదర్శి %బ%. ఈరమ్మ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అనంతరం సిపిఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ముఖ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణి, ఈరమ్మ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం కలర్ ఫుల్ బ్రోచర్లపై సూపర్ సిక్స్ పథకాలను ముద్రించి అధికారంలోకి వస్తే వీటిని అమలు చేస్తామని ప్రజలకు వాగ్దానం, ప్రమాణం చేసి అధికారంలోకి రావడం జరిగిందని,అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కేవలం పేదలకు ఇచ్చే పింఛన్ మాత్రమే పెంచి మిగతా 5 పథకాలకు నామాలు పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మంజూరు చేసే ఇంటి స్థలాల కోసం పెద్ద ఎత్తున మహిళా లోకం సచివాలయాలు మరియు మండల కార్యాలయంలో వ్యక్తిగత అర్జీలు పెట్టినప్పటికీ కూడా ప్రభుత్వం ఇంటి స్థలాల పైన స్పష్టంగా ఒక తేదీని ప్రకటించకపోవడం మహిళ లోకాన్ని మోసం చేయడమే అని ఆమె తెలిపారు. ఇంటి స్థలాలు సాధనకై జూన్ రెండో తేదీన సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు తాహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య కార్యకర్తలు చామండి, వెంకటలక్ష్మి,రేణుక,నాగవేణి, సావిత్రమ్మ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన “సామాజిక తెలంగాణ” వ్యాఖ్యలపై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. “కవిత ఇప్పుడు సామాజిక తెలంగాణ అంటూ కొత్త నినాదం అందుకుంది” అని ఆయన ఎద్దేవా చేశారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం ముగ్గురు బీసీలకు మాత్రమే మంత్రివర్గంలో స్థానం కల్పించారని గుర్తుచేశారు. “ఆనాడు బీసీల గురించి మీ నాన్నను ఎందుకు అడగలేదు? అప్పుడు సామాజిక న్యాయం ఎటు పోయింది?” అని రఘునందన్ రావు నిలదీశారు. కవిత చేసే తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు బీజేపీ భయపడబోదని ఆయన అన్నారు. కాగా, కవిత బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి, జూన్ 2న కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నారంటూ వార్తలు విస్త ృతంగా ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఆమె పార్టీ ఏర్పాటు ప్రచారాన్ని ఖండించారు. అదే సమయంలో, ఈరోజు తెలంగాణ జాగ ృతి ద్వారా ఆమె మళ్లీ క్రియాశీలకంగా మారడంతో పాటు కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు.

## నిత్యత ృప్తిని కలిగించేది భగవద్భక్తియే

### -డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే





**నందికొట్కూరు. మే 31 . (పల్లె వెలుగు ):**దైవభక్తి దేహభ్రాంతిని తొలగించి, శాశ్వతుడైన పరమాత్మ జ్ఞానమును గుర్తింపజేసి, అశాశ్వతమైన దేహముపై ఉన్న భ్రాంతిని అంతమొందిస్తుందని, మనస్సులో నిర్మలమైన భావములను పెంపొందింపచేసి, నిత్యత ృప్తిని కలిగిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్క ృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. అంతకు ముందు గోమాతను పురవీధులగుండా మేళతాళాలతో ఊరేగించారు. తదనంతరం పురోహితులు జంద్యాల వీరప్రసాద్ శర్మచే సామూహిక కుంకుమార్చనలు, గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నిర్వాహకులు దేగ శ్రీనివాసులు, కొన్రెడ్డి మల్లీశ్వరి, నాగార్జున రెడ్డి, శ్రీ రామక ృష? సేవా ఆశ్రమం నిర్వాహకులు యం.తిరుమలయ్య, ధర్మప్రచారమండలి సభ్యులు ఎ.శివశంకర రెడ్డి, యం.హైమావతి, వి.భాగ్యమ్మ, బి.క ృష?వేణి, బి. లలిత, వి ప్రమీల, వి. కళావతమ్మ, కమ్మరి క ృష?మూర్తి ఆచారి, క ృషా?చారి, శంకరాచారి, జనార్ధనాచారి, మఠం సేవకులు డి. ఆదినారాయణ, నరేశ్ బాబు, గోవర్ధనమ్మతో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.

## జిల్లాలో 2,23,675 మంది లబ్ధిదారులకు 96.73 కోట్లు రూపాయలు పంపిణీ



### జిల్లా ప్రత్యేక అధికారి ఏ సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తాడేపల్లిగూడెం:చీఫ్ బ్యూరో మే 31పల్లె వెలుగు**ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి శనివారం తాడేపల్లిగూడెం పట్టణంలోని మిలటరీ కాలనీ, రూరల్ మండలం వెంకట రామన్నగూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవ ృద్ధుల శాఖ సెక్రటరీ మరియు పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కలిసి గ్రామంలో పర్యటించి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ ఈరోజు ఉదయం నుండి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రశాంత వాతావరణంలో అర్హులైన వారందరికీ సిబ్బంది పింఛన్ పంపిణీ చేస్తున్నరన్నారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో అర్హులైన వారికి ఒకరోజు ముందుగానే పింఛను అందజేయటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 2,23,675 మంది లబ్ధిదారులకు రూ.96.73 కోట్ల ను 4,600 మంది సిబ్బందితో ఈరోజు ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని సాయంత్రం కల్లా పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 1/12/2023, నుండి 31/10/2024 కాలంలో పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన భర్త పెన్షన్ పెండింగ్ ను భార్యకు ఇవ్వడం జరుగుతుందన్నారు .జిల్లాలో సుమారు మూడువేల మందికి ఈ నెల 12వ తేదీన పెన్షన్ బకాయిలను అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.1000 పింఛను పెంచి ఇస్తున్నదని, రెండవది దీపం-2 పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని, మూడవది తల్లికి వందనం పథకం త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా నడుపుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం మెయిన్ కెనాల్ లో కొనసాగుతున్న పూడికి తీత పనులను జిల్లా ప్రత్యేక అధికారితో కలిసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. తొలుత తాడేపల్లిగూడెం పట్నంలోని మిలిటరీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా



కలెక్టర్, శాసనసభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఖతీబ్ కౌసర్ భానో, డి ఆర్ డి ఎ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఐసిడిఎస్ పిడి బి.సుజాతరాణి, కమిషనర్ ఎం. ఏసుబాబు, ఏపీఓ పి.మురళీక ృష?, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జింకను వేటాడిన వ్యక్తి అరెస్టు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మే 31 :** కుప్పం మండలం, మల్లప్ప కొండ శివారులోని అటవీ ప్రాంతంలో వాలురు గ్రామానికి చెందిన కనకరాజు అనే వ్యక్తి జింకను వేటాడి హతమార్చాడని కుప్పం అటవీ శాఖ అధికారి జయశంకర్ శనివారం తెలిపారు. అటవీ అధికారి జయశంకర్ మాట్లాడుతూ... కనకరాజు అనే వ్యక్తి నుండి జింక చర్మం, జింక మాంసం, తుపాకీ, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు కనకరాజుపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అటవీ ప్రాంత సరిహద్దు శివారులలో వన్య మ ృగాలను వేటాడితే తీవ్ర పరిణామం ఉంటుందని హెచ్చరించారు.

# డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణం మెట్రోదే..

**నిడమానూరు- రామవరప్పాడు వరకు..**
**రామవరప్పాడు-మహానాడు బాధ్యతలు ఎన్‌హెచ్‌కు..**
**ఏపీఎంఆర్‌సీ-ఎన్‌హెచ్ మధ్య కుదిరిన ఒప్పందం**

నిడమానూరు నుంచి రామవరప్పాడు రింగ్‌రోడ్డు వరకు నిర్మించే డబుల్ డెక్కర్ నిర్మాణంపై ఓ స్పష్టత వచ్చింది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీ) మాత్రమే నిర్మించనుంది. ఈ మేరకు ఎన్‌హెచ్, ఏపీఎంఆర్‌సీ మధ్య అవగాహన కుదిరింది. కాగా, రామవరప్పాడు జంక్షన్ నుంచి మహానాడు జంక్షన్ వరకు సాధారణ ఫ్లై ఓవర్‌ను ఎన్‌హెచ్ నిర్మిస్తుంది.

**ఇప్పటికి స్పష్టత** నిడమానూరు జంక్షన్ నుంచి మహానాడు జంక్షన్ వరకు రూ.600 కోట్లతో 7 కిలోమీటర్ల ఆరు వరసల ఫ్లై ఓవర్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి ఏడాది కావస్తోంది. డీపీఆర్ కారణంగా జాప్యం జరిగింది. డీపీఆర్ వచ్చాక దీనికి టెండర్లు పిలుస్తారనుకున్న దశలో ఇదే అలైన్‌మెంట్‌లో మెట్రోలైన్ కూడా వస్తుండటంతో ఇబ్బందిగా మారింది. దీంతో ఏపీఎంఆర్‌సీ, ఎన్‌హెచ్ అధికారులు భేటీ కావాల్సి వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించటానికి వీలుగా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ చేపట్టాలన్న ఆలోచన వచ్చింది. కింద రోడ్డు, పైన మొదటి ఫ్లై ఓవర్ మీద వాహనాలు, ఆ పైన మెట్రో ఎలివేటెడ్ కారిడార్ వస్తుంది. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు సంబంధించి అంచనాలను ఏపీఎంఆర్‌సీ రూపొందించింది.



డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు 4.2 కిలోమీటర్ల మేర రూ.1,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి ప్రతిపాదనలను మోర్తుకు పంపించారు. మోర్తు నుంచి గ్రీన్‌సిగ్నల్ రావటమే ఆలస్యం. అయితే, డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ ఎవరు చేపడతారన్న అంశంపై ఇప్పటికి స్పష్టత వచ్చింది. సింగిల్ ఫ్లై ఓవర్‌కు అయ్యే ఖర్చును ఎన్‌హెచ్ భరిస్తుంది. మెట్రో ఎలివేటెడ్ కారిడార్, డబుల్ డెక్కర్ పిల్లర్ల కోసం అయ్యే ఖర్చును ఏపీఎంఆర్‌సీ భరిస్తుంది. రామవరప్పాడు నుంచి మహానాడు వరకు అయ్యే సాధారణ ఫ్లై ఓవర్ ఖర్చును ఎన్‌హెచ్ భరిస్తుంది.

# సంగమేశ్వరంలో ప్రజాబహిరంగ సభ విజయవంతం



**-స్వచ్ఛందంగా తరలి వచ్చిన వేలాదిమంది రైతులు**
**-రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ వైఖరిపై మండిపాటు**

నంద్యాల ప్రతినిధి. మే 31 .పల్లె వెలుగు ):ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు విరుద్ధంగా రాచరిక వ్యవస్థలో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఇది ప్రజాస్వామ్య సూర్తికి విరుద్ధమని, ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏలిన ప్రభుత్వాలు ఏమయ్యాయో గుర్తెరగాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభ శనివారం సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి అధ్యక్షతన జరిగింది.రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపు మేరకు రాయలసీమ ఎనిమిది జిల్లాల నుంచి ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, న్యాయ, వర్తక వాణిజ్య, విద్యార్థి, రైతు సంఘాలతో పాటు వేలాదిమంది ప్రజలు తమ వాహనాలు, ఆహారం తీసుకుని స్వచ్ఛందంగా సంగమేశ్వరానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత హైదరాబాద్ కేంద్రంగా పరిపాలన చేయకుండా అమరావతి కేంద్రంగా నిధులన్నీ అక్కడే ఖర్చుపెట్టడంతో రాష్ట్రం దివాలా తీసుకొచ్చే పరిస్థితులను సృష్టించారని ఆయన ఆరోపించారు. ఏపీ అంటే అమరావతి పోలవరం అని ఒకరు...మూడు రాజధానులని ఒకరు తమ స్వార్థ, రాజకీయ, ఆర్థిక సామ్రాజ్యాలను నిర్మించుకోవడానికే ప్రయత్నించారే తప్ప వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏమాత్రం చిత్తశుద్ధి చూపలేదని దుయ్యబట్టారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని, అందుకు తగ్గట్లుగా బ్లూ ప్రింట్ తయారుచేసామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ దగ్గర వున్న ఆ బ్లూ ప్రింట్ ద్వారా ఏ విధంగా నీళ్ళు ఇస్తారో రాయలసీమ సమాజానికి చూపాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు కోసం వేలాది భూములను త్యాగం చేసిన నిర్వాసితుల ప్రతి ఇంటికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి నాలుగు దశాబ్దాలైనా నేటికీ ఉద్యోగాలు ఇవ్వలేదని దీనికి పాలకులు సిగ్గుపడాలని అన్నారు. పట్టిసీమ పూర్తి చేసి రాయలసీమకు నీళ్లు ఇస్తామని చెప్పిన పాలకులు అది మరచి నేడు గోదావరి బనకచర్ల అంటూ మరో కొత్త నాటకానికి తెరలేపుతూ మరోసారి రాయలసీమ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు లేవంటున్న పాలకులు అమరావతి ప్రాంతంలో ఐకానిక్ టవర్ల కోసం వేలాదికోట్లు ఖర్చుపెడుతున్నారని ఇది రాయలసీమ ప్రాంతం పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

# వర్షాకాలం మొదలైనందున ఆయా శాఖల అధికారులు అప్రమత్తం కావాలి

**జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**పిజిఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించాలి**
**ఇళ్ల స్థలాలు లేని పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలి**
**ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు...వర్షాకాలం మొదలైనందున ఇరిగేషన్, పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా,వైద్య ఆరోగ్య శాఖల అధికారులు అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ నుండి స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, జిల్లా అధికారులతో కలెక్టర్ యోగాంధ్ర, హౌసింగ్, రెవిన్యూ, తదితర అంశాలపై వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద వచ్చే ఇబ్బంది ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని, కెనాల్స్, చెరువు కట్టల వద్ద మరమ్మత్తులు ఏమైనా చేయాల్సి ఉంటే వాటిని చేపట్టాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీల్లో, గ్రామపంచాయతీల్లో డ్రైనేజ్ బ్లాక్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఈవో పీఆర్డీ లను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు వాటర్ పైప్ లైన్ లను చెక్ చేయాలని, ఓహెచ్ఎస్ఆర్ లను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు యాంటీ లార్వా, ఫాగింగ్ తదితర కార్యక్రమాలను చేపట్టి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారం లోపు ఈ శాఖల అధికారులు ఇందుకు సంబంధించి న నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే వారిని రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు మండలం రిజిస్ట్రేషన్ లో చాలా వెనుకబడి ఉందని, అలాగే దేవనకొండ, ఎమ్మిగనూరు, కోసిగి, బెళగల్ , మంత్రాలయం , కర్నూల్ రూరల్ మండలాలు కూడా రిజిస్ట్రేషన్ చేయడంలో పురోగతి తీసుకుని రావాలన్నారు.. కర్నూలు అర్బన్, గోనెగండ్ల మండలాలు రిజిస్ట్రేషన్ చేయడంలో ముందున్నాయన్నారు. .అలాగే జూన్ 21 వ తేదీన యోగా దినోత్సవం నిర్వహించేందుకు అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో వేదికలు గుర్తించాలని, యోగా చేసేందుకు వీలుగా వసతుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. వెన్యూ రిజిస్ట్రేషన్ లు కర్నూలు అర్బన్, ఆదోని అర్బన్ లో పెండింగ్ లో ఉన్నాయని, త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..ప్రతి వారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ లో 90 శాతం అర్జీలు రెవెన్యూ శాఖవే ఉంటున్నాయని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ ల దగ్గరకు సమస్యలు రావడం లేదని, అన్నీ కలెక్టరేట్ కే వస్తున్నాయని, మండల స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తే కలెక్టరేట్ కు ఎందుకు వస్తారని కలెక్టర్ తహసీల్దార్లను ప్రశ్నించారు.. రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను 5 రకాలుగా విభజించుకోవాలని గతంలో కూడా చెప్పడం జరిగిందన్నారు.. సర్వే, అప్పీల్ పిటిషన్లు, కరెక్షన్, సివిల్ డిస్ప్యూట్, కోర్టు ఆర్డర్ ల వారీగా పిటిషన్లను విభజించుకుని ఒక స్పష్టతతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ డి ఓ లు, తహసీల్దార్లు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పది రోజుల తర్వాత ఈ అంశం పైన డీటెయిల్ రివ్యూ చేస్తామని, అర్జీల పరిష్కారం ఏ విధంగా జరుగుతోంది అని పరిశీలించేందుకు ఆర్డీవోలతో పాటు డిప్యూటీ కలెక్టర్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లను కూడా నియమించడం జరిగిందన్నారు..హౌసింగ్ ఫర్ ఆల్ కి కార్యక్రమంలో భాగంగా ఇళ్ల స్థలాలు లేని పేదల నుండి దరఖాస్తులు తీసుకోవాలని , చెప్పినప్పటికీ ఈ అంశంలో పురోగతి లేదన్నారు.. జిల్లా అంతటా ఇంటి పట్టాల కొరకు కేవలం 4 వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. హాలహర్వి లో 2, కృష్?గిరి లో 3, తుగ్గలి 6, గూడూరు అర్బన్ 0 దరఖాస్తులు రావడం ఏంటి అని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్, గూడూరు మున్సిపల్ కమిషనర్లను ప్రశ్నించారు. పత్తికొండ డివిజన్ లో 457 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, విఆర్ఓ లు ఇంటి ఇంటికి వెళ్ళి వెరిఫై చేసి, ఇళ్ళ స్థలాలు లేని పేదలచే దరఖాస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను




ఆదేశించారు.రెగ్యులరైజేషన్ కింద వచ్చిన 330 దరఖాస్తులను వెరిఫై చేసి త్వరితగతిన డిస్పోస్ చేయాలని ఆర్డీవో లను ఆదేశించారు... ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జూన్ 10వ తేదీ లోపు రోజుకు 250 ఇళ్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆర్ సి, ఆర్ ఎల్ స్థాయిలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గత వారం రోజులుగా పురోగతి చూపని మండలాల అధికారులను ఇక్కడికి పిలిపించాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు.. అలాగే జూన్ 5 వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు..పీఎం కిసాన్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ లను ఆదేశించారు..... సీసీఆర్సీ కార్డులకు 25 వేల లక్ష్యాల్ని కేటాయిస్తే 1125 మాత్రమే చేశారని, త్వరితగతిన కేటాయించిన లక్ష్యాల్ని సాధించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..పాజిటివ్ పర్సెప్షన్ కి సంబంధించి పెన్షన్, ఫర్టిలైజర్, జీఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, హౌసింగ్, ఉపాధి హామీ పనులు, విద్యుత్, రేషన్, తదితర 16 అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ కి సంబంధించిన నివేదికలను సచివాలయం వారీగా పంపించడం జరుగుతుందని సంబంధిత ఆర్డీఓ, తహసిల్దార్ , ఎంపిడిఓ లు తనిఖీ చేసి ప్రతి నెల నివేదికలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.పిఎం సూర్యఘర్ కు సంబంధించి 80 వేల రిజిస్ట్రేషన్ లు చేయడం జరిగిందని, వారితో మాట్లాడి, రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు..వీడియో కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ , హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## జూన్ 5న మంగళగిరిలో జరిగే మాదిగ సంఘాల రాష్ట్ర స్థాయి

**రౌండ్ టేబుల్ సమావేశం ను జయప్రదం చేయండి,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 31 ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వేంకటేశ్వర రావు గారి ఆదేశాల మేరకు 5-6-2025 వ తేదీన జరిగే విజయవాడ, మంగళగిరి లో జరిగే ఏపీ ఎమ్మార్పీఎస్ రౌండ్ టేబుల్ సమావేశం నకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం ఆదోని డివిజన్ పరిధిలో ఉన్న ఏపీ ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ రోజున ఎమ్మిగనూరు ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు %బూరూా =జ% బస్టాండ్ దగ్గరలో ఉన్నటువంటి %చీూరూ% గెస్ట్ హౌస్ నందు సమావేశం నిర్వహించి రౌండ్ టేబుల్ సమావేశమును జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి హరిజన జయన్న మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మినిగ నాగేష్ మాదిగ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జి మద్రి జయరాజు మాదిగ ఏమ్మీగనూరు టౌన్ అధ్యక్షులు కదిరి కోట రంగన్న మాది ఎమ్మిగనూరు తాలూకా ఉపాధ్యక్షుడు ఏం సురేష్ మాదిగ మండల కార్యదర్శి ఆరెకంటి రాజు మాదిగ ఎమ్మిగనూరు మండల నాయకులు సుధా గోనెగండ్ల మండల అధ్యక్షులు మునెప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కె రాజు తదితరులు పాల్గొన్నారు



## పాడి రైతులకు సబ్సిడీపై సమీకృత పశు దాణా పంపిణీ

**జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి**



తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెం గ్రామ సచివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న 50 శాతం సబ్సిడీ సమీకృత దాణా పంపిణీ కార్యక్రమంను జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా కలిసి 18 మంది పాడి రైతులకు దాణా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సమీకృత దాణా పొందేందుకు పాడి రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకుని 50 శాతం సబ్సిడీపై పశు సమీకృత దాణా పొందవచ్చునని అన్నారు. పశువులకు ఈ దాణా పెట్టటం వలన పాల ఉత్పత్తి పెరిగి ఆర్థికంగా లాభము పొందవచ్చునని అన్నారు. 50 కేజీల బస్తా ధర రూ.1,110 కాగా సబ్సిడీపై .రూ.555 పొందవచ్చునని అన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధి శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ బాలికలు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగాలి.

**జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి.**



తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో మే 31పల్లె వెలుగు తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెంలోని చిల్డ్రన్ హెూమ్ ను రాష్ట్ర మహిళ శిశు సంక్షేమం, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ సెక్రటరీ మరియు పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలు ఏ విధంగా చదువుతున్నారు, వారికి అందుతున్న పౌష్టికాహారం, వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి వారంలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న అంశాలను వారు అడిగి తెలుసుకున్నారు. కిషోర్ బాలికలు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు పలికారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకున్నప్పుడే శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేస్తేనే అనుకున్న గమ్యానికి చేరవచ్చు అన్నారు. చదువు ద్వారా ఉన్నత స్థానానికి ఎదిగినట్లయితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఎమ్మార్వో ఎం సునీల్ కుమార్, తదితరులు ఉన్నారు.

## హిందూ రుద్ర స్మశాన వాటిక కబ్జా దారుడిని ప్రోత్సహించడం మానవత్వానికే సిగ్గుచేటు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 31 ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నూల్ రహదారిలో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటిక అక్రమ దారులను ఆక్రమించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను ఈ సమస్య పైన కొన్ని నెలల నుండి 22 కుల సంఘాల నాయకులు ప్రజలు ఆక్రమణకు గురైన భూమిని కాపాడేందుకు పోరాటం చేస్తూ ఉంటే వారికి అండగా నిలవాల్సిన నాయకులు ప్రభుత్వ అధికారులు వ్యతిరేకంగా ఉండడం బాదేస్తోంది.హిందూ స్మశాన వాటికను పరిరక్షించేందుకు పోరాటం చేస్తున్న 22 కుల సంఘాల నాయకులకు కులాలకు నా సంపూర? మద్దతు తెలియజేస్తున్నాను. స్మశాన వాటిక భూమిని పూర్తిస్థాయిలో విచారణ చేయండి ఒక సెంటు భూమి కూడా ఆక్రమణదారులకు పోకుండా స్మశాన వాటికను కాపాడండి.సమస్యను పరిస్కారం చేసేంతవరకు కుల సంఘాల నాయకులతోపాటు నేను కూడా పోరాటానికి సిద్ధమవుతున్న.ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రభుత్వాధికారులు స్పందించి స్మశాన వాటికను ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వ రికార్డులు ప్రకారంగా స్మశానంలో ఎటువంటి రహదారి గాని రోడ్డు గాని లేనప్పటికీ రోడ్డు ఉందని క్రియేట్ చేసి అందులో రోడ్డు వేయడానికి మున్సిపల్ కౌన్సిల్లో ఆమోదానికి అంశాన్ని పెట్టడం సిగ్గుచేటు.జనవాసాల మధ్య రోడ్లు వేయండి అనే ప్రజలు మొత్తుకుంటుంటే స్మశానాలు దగ్గర ఊరు బయట రోడ్లు వేయడం ఏమైనా బాగుందా.చనిపోతే ఆరడుగుల స్థలంలో పూడ్చి పెట్టే స్థలాన్ని కూడా కబ్జా చేయడం ప్రపంచంలో ఎక్కడ కూడా ఇలాంటి పరిస్థితి ఉండదు ఒక ఎమ్మిగనూరు లో తప్ప.కావున వెంటనే ఎమ్మెల్యే అధికారులు స్పందించాలని కోరుకుంటున్నాను.

## తహాసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి




తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెం తహాసిల్దార్ కార్యాలయము ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు, రికార్డులను పరిశీలించారు. జూన్ 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం మండలంలో రిజిస్ట్రేషన్లు నమోదు శాతం తక్కువ కావడంపై స్థానిక ఎంపీడీవో ను కారణములు అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ శాతం పెంచి యోగ చేయడం వలన కలిగే ఆరోగ్య సూత్రాలను ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఎక్కువగా శాతం ప్రజలు పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఖతీఫ్ కౌసర్ భాను, తహాసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**నెరవాడటిడిపి నాయకుడు జాఫర్ భాషా**

కల్లూరు పల్లె వెలుగు.... ఘనంగా ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం పాణ్యం నియోజకవర్గం లోని కల్లూరు మండలం నెరవాడ గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నెరవాడ టిడిపి నాయకుడు జాఫర్, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, వెలారే ఆఫీసర్ లాల్ బాషా టిడిపి నాయకులు కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు మహమ్మద్ అల్లి, తిరుమలేష్, రాముడు చాకలి ఎంకమ్మ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కారుణ్య నియామకాల కింద 50 మందికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు



## నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

## అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్

**కర్నూలు పల్లె వెలుగు**....కారుణ్య నియామకాల కింద 50 మందికి జూనియర్ అసిస్టెంట్ లుగా ఉద్యోగాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందచేశారు.. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కలెక్టర్ నియామక ఉత్తర్వులను అందచేశారు.. గ్రామ, వార్డు సచివాలయాల్లో వెలోఫేర్%ఱ% ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లుగా 05 మందికి, పంచాయతీ సెక్రెటరీ %+తీ ఎ×% లుగా 04 (నలుగురికి), వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ లు గా 09 మందికి, మహిళా పోలీస్ గా 01(ఒక్కరికి), రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ లుగా 05 మందికి, వివిధ డిపార్ట్మెంట్లలో జూనియర్ అసిస్టెంట్లు గా 26 మందికి మొత్తం 50 మందికి జిల్లా కలెక్టర్ ఉద్యోగ నియామక పత్రాలను అందించారు..ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు..ఇది మంచి అవకాశం అని, ఉద్యోగాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగాలు పొందిన వారంతా మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా ఎదిగే అవకాశం ఉందని, ఇప్పటినుంచే అన్ని అంశాలను నేర్చుకుని, కెరీర్ ను డెవలప్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..

**డిఆర్ఓ, ఏఓలను అభినందించిన కలెక్టర్** 50 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ నియామక పత్రాలు అందచేసినందుకు కలెక్టర్ డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఏఓ విజయశ్రీ లను అభినందించారు.. ఇంతమందికి ఉద్యోగాలు ఇవ్వడం చిన్న విషయం కాదని, ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించినందుకు కలెక్టర్ వారికి అభినందనలు తెలియచేశారు.. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపడం వల్ల తమకు ఉద్యోగ నియామకం జరిగిందని అభ్యర్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.. సమావేశం లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ ఏవో విజయశ్రీ, సంబంధిత సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు..



# వైయస్సార్ స్టేడియం లో యోగ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు** జూన్ ఒకటో తేదీన స్థానిక వైయస్సార్ స్టేడియం లో నిర్వహించనున్న యోగా కార్యక్రమ ఏర్పాట్లను శనివారం సాయంత్రం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. స్టేడియంలోపల స్టేజి, యోగా చేసే ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 30 సెక్టార్లుగా విభజించుకుని వందమందికి ఒక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే స్టేడియంలోని నాలుగోవైపులా త్రాగునీటి వసతులు కల్పించాలన్నారు. అలాగే మెడికల్ టీమ్, అంబులెన్స్ లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబాలను,పిల్లలను యోగ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఈవో శంషుద్దీన్, మెప్మా పిడి కిరణ్ కుమార్, డిఆర్డిఏ ఇంచార్జి పిడి రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నేల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు**....రైతులకు నేల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నేల ఆరోగ్య సంరక్షణ, పత్తిలో పంట రక్షణ యాజమాన్యం బుక్ లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో అత్యధికంగా సాగు చేపడుతున్న పత్తి పంట సాగు లో సుస్థిరమైన పద్ధతులు ప్రవేశపెట్టడానికి మారి స్వచ్ఛంద సేవా సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ తో కలిసి ఒక వినూత్నమైన "%దీవ్వతీ జశీశీఅ్రాతీశీయవష్%" కార్యక్రమం కోడుమూరు, దేవనకొండ మండలాల్లో అమలు చేస్తున్నారన్నారు.. దాదాపుగా 8 వేల 75 మంది రైతులతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రైతులకు సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

నేల ఆరోగ్య సంరక్షణ, పత్తి సాగులో నేల ఆరోగ్య నిర్వహణ వాతావరణ మార్పులను తట్టుకునే ప్రక ృతి అనుకూల వ్యవసాయ పద్ధతులు, పత్తి సాగులో ఉత్తమ సస్యరక్షణ పద్ధతులు, బెటర్ కాటన్ సూత్రాలు, ప్రమాణాలు, సూచికలు, పత్తి పింజ నాణ్యత కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై బుక్ లెట్స్ ప్రచురించి అవగాహన కల్పించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు..



కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి పి.యల్.వరలక్ష్మి, మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.మురళి తదితరులు పాల్గొన్నారు..

# జూన్ పెన్షన్ మే లోనే పంపిణీ.

## పొద్దు పొడుపుతోనే అవ్వ తాతలకు టిడిపి ఆర్థిక భరోసా

## 108 109 టిడిపి నేతలు బూత్ ఇన్చార్జ్ గిత్తల రాజ పల్లె కుమార్



**శిరివెళ్ల :-** మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలో జూన్ నెల ప్రారంభోత్సవానికి ముందే మే నెల చివరి తేదీన పెన్షన్లు పంపిణీ చేసి పెన్షన్ దారులకు వారి జీవితానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారు ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ గారు భరోసా కల్పించారని 108 109 టిడిపి ఇన్చార్జ్ గిత్తల రాజ్ పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న వ ృద్ధాప్య వితంతు వికలాంగ ఒంటరి మహిళ దీరకాలిక జబ్బులకు సంబంధించిన ప్రభుత్వ పెన్షన్లను గిత్తల రాజ్ పొద్దుపొడుపుతోనే లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గిత్తల రాజు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్దారులకు ఇచ్చిన హామీ మేరకు ప్రారంభోత్సవంలోనే నాలుగు పెన్షన్లు ఒకేసారి పంపిణీ చేసి దేశంలోనే చరిత్ర స ృష్టించిందని విప్లమాత్మక సంక్షేమాన్ని రాజు గుర్తు చేశారు. చంద్రన్న పెన్షన్ కానుక పెన్షన్ లబ్ధిదారుల్లో ఆర్థిక భరోసా కల్పించడం వల్ల చంద్రన్న పేదల హ

# పి4 ప్రభుత్వ లక్ష్యం మొట్ట మొదటిసారిగా ఆగిరిపల్లి గ్రామంలో నెరవేర్చిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి..

## త్వరలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకం అమలు చేస్తాం..

## ఆగిరిపల్లిలో గ్రామస్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి కొలుసు పార్థసారధి..

**ఏలూరు(ఆగిరిపల్లి) చీఫ్ బ్యూరో,మే,31 : పల్లె వెలుగు** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గ ృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. శనివారం ఆగిరిపల్లిలో పర్యటించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి గ్రామంలో పలు కుటుంబాలను స్వయంగా కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ద ృష్టికి వచ్చిన పలు సమస్యలపై పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరి నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పేదల సమస్యల పరిష్కారంకు క ృషి చేస్తున్నారన్నారు. సమాజంలో ఉన్న ప్రజానికంతో మమేకమవుతూ ఈ రోజు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. పేదల సేవలో ఉంటూ ప్రభుత్వం మీవెంట ఉందనే నమ్మకం కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు ఇదొక అవకాశంగా భావిస్తున్నామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, తల్లికివందనం పథకం కార్యక్రమాలు అమలు కానున్నాయన్నారు. ఎంత భారమైనా కూడా ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివ ృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలుచేసిందన్నారు.అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు క ృషిచేస్తూ మరోవైపు పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులు తీసుకువచ్చే కార్యక్రమం పెద్దఎత్తున చేస్తున్నారన్నారు. అదే విధంగా యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలందరూ కూటమి సభ్యులతో చారిత్రాత్మక విజయాన్ని అందించారని, ఆ విజయాన్ని బాధ్యతగా భావించి ప్రజల ఆకాంక్షల మేరకు అహర్నిశలు క ృషి చేస్తామన్నారు. రానున్న 5 సంవత్సరాల్లో చింతలపూడి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు



నీటి సమస్యను తీరుస్తామని, ఇల్లు లేని ప్రతీ నిరుపేదలకు రానున్న 5 ఏళ్లలో పక్కా ఇళ్లు కట్టించే భాద్యత కూటమి ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. పేదవాడికి ఏ సమస్య వచ్చినా నేరుగా నా దగ్గరకు వచ్చి పని చేయించుకోచ్చని మధ్యవర్తిత్వం దళారీలకు తావులేదని తెలిపారు మండలంలో భూ సమస్యల పరిష్కారానికి సబ్ కలెక్టర్ తో కలిసి ప్రత్యేక సమీక్ష ఏర్పాటు చేస్తానన్నారు. మండలంలో భూ సమస్యలు చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. వీటి కోసం జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ లతో ప్రత్యేక వేదిక ఏర్పాటుచేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆగిరపల్లి మండలంలో డ్రైనేజ్, రోడ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని మంత్రి చెప్పారు. మంత్రి వెంట పలువురు అధికారులు, కూటమి నాయకులు ఉన్నారు.

# పార్కులను శుభ్రంగా ఉంచండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే31 పల్లె వెలుగు** నగరంలోని ఎన్.జీ.ఓ. కాలనిలో పార్కుతో పాటు అన్ని పార్కులను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని 40 వ వార్డులో పారిశుద్ధ్య పనులను, పార్కును కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కులో పిచ్చి మొక్కలు తొలగించి పూలమొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణకు ప్రతిరోజూ వాహనాలు ఇండ్ల వద్దకు వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి,తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి , డి.ఈ.లు వెంకటప్రసాద్, శిల్పా ,సర్వేయర్ కోటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు ఒక రోజు ముందే పంచడం



## పేదల కష్టాలు తెలిసిన తెలుగుదేశం పార్టీకే సాధ్యం

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరెడ్డి ఆదేశాల మేరకు

## 30వ వార్డ్ లో పింఛన్లు పంపిణీ విజయలక్ష్మి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 31** ఆర్థిక లోటులో రాష్ట్ర అభివ ృద్ధిని, పింఛన్లు పెంపు తో అవ్వా తాతల కళ్ళలో ఆనందం చూడలేక ప్రతిపక్షం విమర్శలు గత ఐదేళ్లు మీ పాలనా అభివ ృద్ధి పై మరియు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలం లోపు సంక్షేమం అభివ ృద్ధి పై బహిరంగ చర్చకు సవాల్ విజయలక్ష్మి మా ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి అభివ ృద్ధి చూసి ప్రతిపక్షం గుండెల్లో గుబులు విజయలక్ష్మి

ఎమ్మిగనూరు నియోజకవర్గం లో ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన కూటమి ప్రభుత్వం కి అవ్వా తాతలు వికలాంగులు తెలుగుదేశం ప్రభుత్వం కి క ృతజ్ఞతలు తెలిపారు. పేదల కష్టాలు తెలుసుకుని ఒకటవతారీఖున సెలవు దినం కావడం తో పేదల నిరాశ నిస్ప ృహ కు లోను కాకుండా వారి అవసరాలను గుర్తించి ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం చాలా సంతోషం అని పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 30 వార్డు లో విజయలక్ష్మి పింఛన్లు అందజేస్తూ ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు బడుగుబలహీనల కళ్ళలో ఆనందం చూడలేక తట్టుకోలేక చేస్తున్నారని తెలిపారు. ఎమ్మిగనూరు లో అభివ ృద్ధి సంక్షేమం ని ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలం లోపు పల్లెనుండి పట్నం దాకా జరిగిన సంక్షేమం అభివ ృద్ధి పై చర్చ కు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గా మేము సిద్ధం అని ప్రతిపక్షానికి సవాలు విసిరారు. చేనేతల కు ఆర్థిక అభివ ృద్ధి టెక్స్టైల్ పార్క్ చేసి యెమ్మిగనూరు ఖ్యాతి ని రాష్ట్ర మరియు దేశ వ్యాప్తంగా చాటలని ఎంతో క ృషితో తండ్రి ఆశయం కోసం ప్రభుత్వం ని ఒప్పించి ఏర్పాటు చేస్తే ఓర్వలేక ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని ప్రతిపక్షం ని దుయ్యాబట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం లో జనాభా పెరగడం ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యలు గదులు సరిపోవడం లేదని ప్రత్యేకించి లోకేష్ బాబు గారి చొరవతో పేదల కోసం వంద పడకల ఆసుపత్రి ప్రారంభం చేస్తే వైస్సార్సీపీ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని మేమే చేశాం అని చెప్పుకోడవం హాస్యాస్పదం అని విజయలక్ష్మి తెలిపారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వం లో సంఖుస్థాపనలు శిలా పలకలే తప్పా ఎక్కడైనా అభివ ృద్ధి ఉందా అని ప్రశించారు. రోడ్లు తవ్వి విదిలేసిన దగ్గర నుండి సాగు త్రాగు నీరు కనీస సౌకర్యాల ఏర్పాటు వరకు ఎక్కడ అభివ ృద్ధి జరగలేదని ఏద్దేవా చేశారు. ప్రతీ క్షణం పేదల సంక్షేమం కోసం ఆరాటపడే నాయకుడు మా ఎమ్మెల్యే అని యెమ్మిగనూరు నియోజకవర్గం అభివ ృద్ధి తో ముందుకు దూసుకుని పోతుంటే ప్రతిపక్షం గుండెల్లో వణుకు మొదలైందని తెలిపారు. గత ప్రభుత్వ ఎమ్మెల్యే ఇంటికి బరికేడ్లు కట్టి లోపలికి రాకుండా దూరం గా గేట్ బయట నిలబడేలా దళితులను ఎలా అవమానాం ✓రిచారో అందరికి తెలుసు అని ఆ విషయం గురించి ప్రెస్ మీట్ పెట్టండి అని ప్రతిపక్ష నాయకులకు విజయలక్ష్మి సూచించారు. మా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి ఇంట్లో దర్జాగా కూర్చోబెట్టి దళితుల గౌరవ మర్యాదలు ఇవ్వడం లో పెట్టిందే పేరు బివి కుటుంబం అని విజయలక్ష్మి తెలిపారు. ఏ విషయం లోను ఎమ్మెల్యే గారికి ఎవరు సాటి రారు రాలేరని విజయలక్ష్మి తెలిపారు ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకుని వైస్సార్సీపీ నాయకులు యెమ్మిగనూరు అభివ ృద్ధి కి సంహరించాలని కోరారు. ప్రతీ రోజు వార్డ్ లో పర్యటన చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఎమ్మిగనూరు నియోజకవర్గం లో చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలను వివరిస్తనని విజయలక్ష్మి పత్రిక ముఖం గా తెలిపారు. కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో సిద్దేశ్వరం





**రాజుపాలెం మండలం పల్లె వెలుగు ప్రతినిధి మే 31** సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9 వ వార్షికోత్సవం పురస్కరించుకొని ... ప్రజా బహిరంగ సభ 31 మే 2025 ఉదయం 10 గంటలకు, సంగమేశ్వరం వెళ్ళుటకు కడప జిల్లా రాజుపాలెం మండలం నుండి షుమారు 120 మంది భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు శ్రీశైలం ప్రాజెక్టు వద్ద పెద్ద గోతి పడి ప్రమాద స్థాయిలో లో పట్టించుకోని ప్రభుత్వం, రాయలసీమలోని అనేక ప్రాజెక్టుల ప్రధాన కాలువల, ఉపకాలువల, పంట కాలువల, డిస్ట్రిబ్యూటరీల రూపురేఖలే లేకుండా ఛిద్రమైపోయినా ప్రపంచ వారసత్వం సాగునీటి ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు ఎంతవరకు ఇస్తారో భరోసా ఇచ్చే పరిస్థితులు లేకున్నా జోళదరాశి, రాజోలు ప్రాజెక్టు నిర్మాణం జరిగితే కనీసం 90000 ఎకరాల ఆయకట్టుకు సక్రమంగా నీరు అందే అవకాశం ఉంది, కానీ ఇప్పటికీ రెండు సార్లు శంకుస్థాపన చేసినా, టెండర్లు పిలిచినా ఇంతవరకు పనులు మొదలు కాలేదు, భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఇంతవరకు పరిహారం అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగం. నాలుగు దశాబ్దాల కింద నిర్మాణం మొదలైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులో ఇంకా మూడు దశాబ్దాలైనా పూర్తి అయ్యే పరిస్థితులు లేకున్నాయి రాయలసీమలోని అనేక చెరువుల తూముల, అలుగుల, కట్టల అధోగతి పాలైనాయి హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు, రాష్ట్ర విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాలకు ఉన్న ప్రత్యేక ప్యాకేజీ అతీ గతీ లేవు. రాయలసీమ పంట పొలాలు బీడు భూములుగా మారడంతో, రైతులు, రైతు కూలీలు వలస బాట పట్టినా ... రాయలసీమకు నిధులు విడుదల చేయకుండా ప్రతిపాదనలతో కాలం గడుపుతున్నా %ౌ రాయలసీమ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కూడా లేకుండా చేస్తున్నా ఎన్నేళ్లు మౌనంగా ఉందాం .. వెనకబడిన ప్రాంతాల నిర్లక్ష్యం పట్ల పాలకులను ప్రశ్నిద్దాం ప్రతి గడప నుంచి సిద్దేశ్వరానికి కదులుదాం ... వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధి సాధన ఉద్యమంలో భాగస్వామ్యులవుదాం ... భారతీయ కిసాన్ సంఘ్..కడప జిల్లా శాఖ.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కు రెండవ గేట్ ఓపెన్

## ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకే..

## ఆస్పత్రిలో పార్కింగ్ స్థలాలు గుర్తింపు..

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు పల్లె వెలుగు..**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులు.. ఎటువంటి ఇబ్బంది పడరాదన్న సదుద్దేశంతో ఆస్పత్రి రెండవ గేట్ ను ఓపెన్ చేస్తున్నామని, దీంతో కొంత ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందని అని అన్నారు.రోగులకు వేగంగా... మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో సోమవారం నుంచి ఆస్పత్రి రెండవ గేట్ ( ఇన్) ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఆస్పత్రిలో పార్కింగ్ స్థలాలు లేక కొన్నేళ్లుగా రోగులు...వైద్య సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని, ఇక నుంచి పార్కింగ్ సమస్య తలెత్త కూడదని పార్కింగ్ స్థలాలను కూడా గుర్తించామని, వాటిని అభివ ృద్ధి చేసిన తరువాత అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.రోగికి ఐడీ కార్డు...వివిధ వ్యాధుల నిమిత్తం వచ్చే రోగులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ %×ఱ% కార్డ్, మరియు ఆధార్ కార్డు లింక్ అయినా ఫోన్ వారి వెంట తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చిన %ఖఎ×ఱ% నెంబర్ ద్వారా వారి హెల్త్ రికార్డు పర్మినెంట్గా ఐడి ద్వారా వారికి ట్రీట్మెంట్ త్వరగా అందుతుందని అన్నారు.ప్రజలను మీడియా ద్వారా ప్రజలను కోరారు. రోగికి వచ్చిన వ్యాధి.. చికిత్స వివరాలు.. రక్త, యూరిన్ పరీక్షలు తదితర అంశాలను ఆన్లైన్లో నమోదయితాయని అన్నారు. దీంతో సదరు రోగి ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లినా ఐడీ కార్డు నెంబరు ద్వారా కంప్యూటర్లో వివరాలు ఉంటాయని అన్నారు.ప్రతి పీహెచ్సీలో కూడా ఐడీ కార్డును రూపొందిస్తారని, అక్కడికి వెళ్లి కార్డు తయారు చేయించుకుంటే మేలని, ఇక్కడికి వచ్చి ఇబ్బంది పడరాదని తెలిపారు.



# ఎమ్మిగనూరును గ్రేడ్-1 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ని కలిసిన మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 31** అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల మున్సిపల్ కమిషనర్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ని వారి స్వగ ృహంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. కూటమి ప్రభుత్వం ప్రజాఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని.మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.



# రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా లోకేష్ గారు ఆరు శాసనాలు ప్రతిపాదించారు

## ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు.

రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి మే 31 రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం సమగ్రాభివ ృద్ధి, సంక్షేమం ధ్యేయంగా నారా లోకేష్ గారు మహానాడులో 6 కీలక శాసనాలను తీసుకరావడం, నారా లోకేష్ గారికి క ృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. 1.తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2.యువగళం, 3. స్త్రీశక్తి, 4.పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5.అన్నదాతకు అండగా, 6.కార్యకర్తలే అధినేత. సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను ద ృష్టిలో ఉంచుకుని ఈ శాసనాలను రూపొందించడం, రాష్ట్ర భవిష్యత్తు నాయకుడు మా నారా లోకేష్ గారికే సాధ్యం అని కొనియాడారు. తెలుగుజాతి విశ్వఖ్యాతి మొదటి శాసనం, టీడీపీ వల్లే తెలుగువారికి దేశంలో, ప్రపంచంలో ప్రత్యేక గౌరవం, గుర్తింపు లభించింది. అన్న ఎన్టీఆర్ హయాంలో ఆత్మాభిమానం నినాదం నియంత ృత్వాన్ని తరిమేసింది, చంద్రబాబు హయాంలో ఆత్మవిశ్వాసం నినాదం తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది వేసింది, ఆ ఇద్దరి సూర్తితో ప్రజలకు, పార్టీకి, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు అందించేందుకు నారా లోకేష్ గారు ఈ ఆరు శాసనాలను ప్రతిపాదించడం యావత్తు తెలుగు జాతికే గర్వకారణం. యువగళం రెండో శాసనం, యువతకు పెద్దపీట వేస్తు.. అదే సమయంలో సీనియర్లను గౌరవిస్తు, పనిచేసేవారిని ప్రోత్సహిస్తారు అని అన్నారు.

స్త్రీ శక్తి మూడో శాసనం.. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. అయితే, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చిందని చంద్రన్న అని కొనియాడారు. మహిళలను మరింత బలోపేతం చేసేందుకు స్త్రీ శక్తి ద్వారా క ృషి చేయాలని, పార్టీ పదవుల దగ్గర్నుంచి అన్ని రంగాల్లో మహిళలకు సమాన బాధ్యత, భద్రత కల్పిస్తున్నారు అని అన్నారు. పేదల సేవలో %--% సోషల్ రీ ఇంజనీరింగ్ నాలుగో శాసనం.. పేదరికం లేని సమాజం తెలుగు దేశం పార్టీ లక్ష్యం అని కొనియాడారు. 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. పెన్షన్ 5 రెట్లు పెంచి 200 నుంచి 4వేలు చేసింది మన చంద్రబాబు అని కొనియాడారు.

ప్రతి వారికి న్యాయం చేసేలా సోషల్ రీ ఇంజనీరింగ్ చేయాలని తెలుగు దేశం పార్టీ లక్ష్యంగా పెట్టుకొంది అని అన్నారు. అన్నదాతకు అండగా ఐదో శాసనం అని.. రైతు లేకపోతే సమాజమే లేదని, మట్టిలో నుంచి బంగారం పండించే



అన్నదాతకు అండగా పార్టీ ఉంటుంది అని, అది తెలుగు దేశం పార్టీ సిద్ధాంతం అని అన్నారు. కార్యకర్తే అధినేత ఆరో శాసనం అని...కరుడుగట్టిన కార్యకర్తలే టీడీపీ బలం, బలగం అని అన్నారు. కార్యకర్తలను ఆదుకోవడానికి, సొంత కాళ్లపై నిలబడేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోందని అన్నారు. అధినేత చంద్రబాబు అనుభవం, యువనేత నారా లోకేష్ సంకల్పంతో, రాష్ట్రాన్ని ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర నాయకులు కర్నాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నాయకులు తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ జీవితం ఆనందంగా గడపాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు.పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ జీవితాన్ని ఆనందంగా గడపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో పదవి విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ యస్.శేషాద్రిని సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష?, సుబ్బన్న, స్వర?లత, మంజూర్ బాష, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబానికి ఆర్థిక సాయం



మర్రిపాడు మే 31పల్లె వెలుగు. : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో దత్తత తీసుకున్న ఎడవల్లి గ్రామానికి చెందిన జ్ఞానమ్మ బంగారు కుటుంబానికి పడమటి నాయుడు పల్లి గ్రామానికి చెందిన సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,నిష్ బిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత మార్గదర్శి పడచల నాగేశ్వరరావు జీవనోపాధి కోసం మేకలు కొనుగోలు నిమిత్తం లక్ష రూపాయల నగదు సహాయాన్ని ఆర్డీవో పావని సమక్షంలో అందజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా బంగారు కుటుంబంగా ఎంపిక చేయబడ్డ జ్ఞానమ్మ కుటుంబాన్ని తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో దత్తత తీసుకోవడం జరిగిందని,అందులో భాగంగా వారికి ఉపాధి నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నానని,అంతే కాకుండా వారి నలుగురు బిడ్డలకు చదువు చెప్పించే బాధ్యతను తానే తీసుకుంటానని అన్నారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన (08) మంది దళ సభ్యులు - ములుగు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 31 : ములుగు జిల్లా పోలీసులు మరియు 39 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివ ృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" కార్యక్రమం ద్వారా లొంగపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర?యించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (05 మాది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు, మావోయిస్టులలో డివిజనల్ కమిటీ సభ్యుడు ( డి వి సి ఎం )-01, ఏరియా కమిటీ సభ్యులు -02, పార్టీ సభ్యులు 03 మిలీషియా సభ్యులు-02గా పార్టీ లో పని చేసిన వారు ములుగు జిల్లా గౌరవ %ూా% గారి ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. ఈ సంవత్సరం జనవరి -2025 నుండి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 355 మంది వివిధ హెూదాలలో పనిచేస్తున్న అజ్ఞాత మావోయిస్టులు బొజగపోగా, ములుగు జిల్లా నంచు ఇప్పటివరకు వీరితో కలిపి 68 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హెూదాలలో డివి సీఎం - %×ూ%. ఏ సి ఎం ఎస్ -08 పిఎంఐ - 19 మావోయిస్టు పార్టీకి చెందిన జనతన్ సర్కార్ లో వివిధ సంఘాల నుండి మిలిపియా ఐపిసి , , సి ఎన్ ఎం డి ఏ కె ఎమ్ ఎస్ లలో పనిచేసినటువంటి 38 మంది నిమ్ములు జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగినది.ప్రస్తుతం సిపిఐ (మావోయిస్టు) సాయుధ దళాల సంచారం తెలంగాణ - చత్తీస్ గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో ఉన్నది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితులలో మావోయిస్టు దళాలకు సహకరించకూడదు,ఈ నలుగురు కూడా సిపిఎం మావోయిస్టు పార్టీలో అత్యంత పోరాట ప్రతిమతో కూడిన గేరిల్లా యుద్ధ నైపుణ్యంతో కూడిన సాయుధ దళాల్లో పనిచేసినవారు. 2024 ఏప్రిల్ నెలలో కరగుట్ట అటవీ ప్రాంతంలోని దోలీగుట్ల పరిసరాల్లో జరిగిన ఎదురుకాల్పులలో, 2 సి ఆర్ సి కుపెనీకి చెందిన అన్న సంతోష్న సాగర్ ( ఎఫ్ జెడ్ సి సభ్యుడు) మ ృతి చెందాడు. ఆ తర్వాత కొంతకాలం పాటు శివలాల్ 2'%% సి ఆర్ సి కుపెనీకి బాధ్యతలు నిర్వహించాడు. అయితే ఆయన ఉద్యమంపై ఆసకి లేకపోవడంతో, ఆ బాధ్యతలు మరొక స్థాయి నేతకు కసుందర్ అప్పగించబడ్డాయి. పీసీఐ మావోయిస్టు పార్టీలో 2%అ౹ జ=జ% కంపెనీ మరియు ప్లాటూన్లు, కేంద్ర కమిటీ సభ్యుల రక్షణతో పాటు మిలిబర్ పరంగా కీటక పాత్ర పోషిస్తాయి. శివలాల్ వంటి కమాండర్ స్థాయి నేత 2%అ౹ జ=జ% నుంచి, అలాగే ప్లాటూన్ స్థాయిలోని మీడియం భీమా అనే సక్షన్ కమాండర్ లాంటి నాయకులు లొంగిపోవడం ద్వారా, పార్టీలో ప్రస్తుతం ఉన్న పరిస్థితిని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. శివబాబ్ మరియు భీమా వంటి ముఖ్య నాయకులు, పార్టీ అగ్ర నాయకుల ఆదేశాల మేరకు చత్తీస్గఢ్ రాష్ట్రంలో పలు విధ్వంసకం చర్యలు పాల్గొన్నారు.చికిత్స కంటే నివారణే మేలు: జనజీవన స్రవంతిలో కలిసిన అజ్ఞాత సాయుధ దళ మావోయిస్టులకు తెలంగాణప్రభుత్వము పోలీస్ శాఖ వెనువెంటనే తగిన రివార్డు ఇవ్వడం జరుగుతుంది. చత్తీస్గఢ్ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ సహకారంతో అవసరమైన దీర్ఘకాలిక పునరావాస చర్యలు కూడా తీసుకొనబడును. మావోయిస్టు అజ్ఞాత సాయుధ దళాలు తెలంగాణ ప్రాంతంలో సంచరించినట్లయితే ఏ ఒక్క దళ సభ్యుడు కూడా పోలీసు శాఖ తీసుకునే చట్టపరమైన చర్యల నుండితప్పించుకోలేడు. దానికి



ఆదాహరణ గత సంవత్సరం 2024లో ఇటీవలె వివిధ ప్రాంతాలలో కర్తగుట్టలతో పాటు జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టులు మొత్తం (31) మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోవదాన్ని మనం మరువకూడదు. తెలంగాణ ఎన్నటికీ వీరికి ఆశ్రయం కాజాలదు ఇక్కడ ప్రజలు చాలా చైతన్యవంతులు వారు కాలం చెల్లిన, ఆచరణాత్మకం కాని సిద్ధాంతాలను పరిగణలోకి తీసుకునే కాలం ఎప్పుడో చెల్లిపోయింది. మావోయిస్టులకు ఇప్పుడు 'దావో రేవో కంటే నివారణ మేలని గ్రహించాలి.అనుభవ పూర్వక సూచన ఏమిటంటే అజ్ఞాత దళ సభ్యులు, వారికి సహకరించే మిలీషియా మరియు ఆర్పిసి సభ్యులు స్వఛరేదంగా ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసి మీ కుటుంబ సద్యులతో ప్రశాంతమైన డీవనం గడుపుటకు, మీ అభివ ృద్ధికి కావలసిన పునరావాస పాకర్యాలు కల్పించుటకు తెలంగాణ పోలీసు ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు యంత్రాంగం సకల సౌకర్యాలు కల్పిస్తుంది.



# తప్పుడు మూల్యాంకనం పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలి

## తప్పుడు మూల్యాంకనంపై తక్షణమే విచారణ జరపాలి రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్




కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 31 10వ తరగతి పరీక్ష, రాసిన విద్యార్థుల జీవితాలతో చేలగాటమాడిన విద్యాశాఖ తప్పుడు మూల్యాంకనం పై స్పందించాలి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాల %=ాఖీ% రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ కడప లోని %=ాఖీ% కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం అధ్యక్షులు కైపు రామాంజనేయులు, %=ాఖీ% జిల్లా కార్యదర్శి రెడ్డి సాయి లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా %=ాఖీ% రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా పదవ తరగతి పరీక్షలు రాశారాన్ని అందులో ఫెయిల్ అయిన విద్యార్థులు, తక్కువ మార్కులు వచ్చిన 66,363 వేల మంది విద్యార్థులు పేపర్ల మూల్యాంకనం పై దరఖాస్తు చేసుకున్నారు ఇప్పటికి 11వేల పైగా పేపర్లో విద్యార్థులకు ఉత్తీర?త, మార్కులు మార్పు వచ్చాయి కడప జిల్లా యర్రగుంట్లకు చెందిన విద్యార్థిని మోక్షిత సాంఘిక శాస్త్రంలో 21 మార్కులు మొదట వచ్చాయ్ రీవాల్యుయేషన్ తర్వాత 84 మార్కులు వచ్చాయి, బాపట్ల జిల్లాకు చెందిన తేజస్విని మొదట సోషల్ లో 23 మార్కులు వచ్చాయి, తర్వాత రీవాల్యుయేషన్ కి వెళ్తే 96 మార్కులు వచ్చాయ్, ఇంటర్ లో విజయవాడకు చెందిన రాజేశ్వరికి ఇంగ్లీషులో 5 మార్కులు వచ్చాయి రీకౌంటింగ్ పెడితే 95 మార్కులు వచ్చాయి ఇలా వేల మంది విద్యార్థుల జీవితాలతో 10వ తరగతి, ఇంటర్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో ప్రభుత్వం దారుణం వైఫల్యం చెందింది ప్రభుత్వం తొందరపాటు చర్యలతో వేలాది మంది విద్యార్థుల జీవితాలపై తీవ్ర ప్రభావం పడింది కొంతమంది విద్యార్థులు మానసిక శోభాకు గురయ్యారు కొందరు సూసైడ్ చేసుకున్నారు, మరి కొంతమంది ట్రిబుల్ ఐటీ, మోడల్ స్కూల్స్, కస్తూర్బా అలాంటి విద్యాసంస్థల చేరే అవకాశం కోల్పోయారన్నారు

# ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడుతున్న 7 మంది అరెస్టు

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . 91 లక్షల నగదు స్వాధీనం, 7 మొబైల్ ఫోన్ లు సీజ్ చేసిన ... ఆదోని ఒకటవ పట్టణ పోలీసులు.

కర్నూలు పల్లె వెలుగు గత నెలలో జరిగిన జిల్లా ఎస్పీ నేర సమీక్ష సమావేశంలో బాగంగా చాలామంది యువకులు క్రికెట్ బెట్టింగ్ ను ఆన్ లైన్ లో ఆడుతూ, బెట్టింగ్ కు వ్యసనపరులుగా మారి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అప్పులు చేసి మరీ, ఆ అప్పులు తీర్చలేకఇంట్లో తల్లితండ్రులకు చెప్పుకోలేక , తమ భవిష్యత్తు పై వారి తల్లి తండ్రులు పెట్టుకున్న ఆశలను అడియశలు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుచున్నాయని బెట్టింగ్ ను ఎలాగైనా అరికట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు, ఆదోని డిఎస్పి %వీ%. హేమలత సూచనల మేరకు ఆదోని %×%టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన %ఖ%. శ్రీ రామ్ మరియు స్టేషన్ సిబ్బంది రాబడిన సమాచారము మేరకు 18.05.2025 వ తేదీన సాయంత్రం 03.30 గంటలకు వాల్మీకి నగర్ లోని వాల్మీకి గుడి కి ఎదురుగా మొబైల్ ఫోన్ లలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేసి ఎస్. ఆర్.నాగరాజును అదుపులోనికి తీసుకోగా మిగిలిన ముద్దాయులు పారిపోయారు అతని నుండీ నగదు 50,000 వేల రూపాయలను స్వాదీన పరచుకుని ఆదోని 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నంబర్ 79/2025 %బ/ం 318(4),61(2),111,112(2) తీ/ష 3 (5) దీఛీూ ఖఅం ూవఫ 9(1) ాూ +ుఎఅఅస్త్ర ాూష్ (జతీఅఎెవ్ దీవ్అఅస్త్ర%) కేసు నమోదు చేయడమైనది.

తదుపరి టెక్నాలజీ ఆధారంగా దొరికిన సమాచారం మేరకు %జ× ఖ%. శ్రీ రామ్ మరియు సిబ్బంది కలిసి కర్నూలు, హైదరాబాదు, ఒంగోలు,చిలకలూరు పేట, బెంగళూరు సిటిలలో తిరిగిచివరకు 30.05.2025వ తేదీన మధ్యాహ్నం 11.30 గంటలకు ఆదోని టౌన్ లోని ఎల్లమ్మ కొండ లోని మర్రి చెట్టు దగ్గర 7 మంది క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 07 మొబైల్ ఫోన్ లు మరియు నగదు 91,00,000 లక్షల రూపాయలను స్వాదీనపరచుకోవడమైనది.

**ముద్దాయుల నుంచి స్వాదీనపరచుకున్న వాటి వివరాలు:-**

1. .91,00,000 లక్షల నగదు. 2. 07 మొబైల్ ఫోన్ లు అదుపులోనికి తీసుకోబడిన ముద్దాయి ల వివరాలు

1. మసీదుపుర ఇస్మాయిల్ ఏ ఇస్మాయిల్, వయసు 44 సం .లు, తండ్రి నజీర్ అహమ్మద్, మసీదుపుర, ఆదోని టౌన్

2. బోయ మహానంది వయసు 55 సం .లు, తండ్రి పేరు రామన్న, బోయగేరి, ఆదోని టౌన్ 3. బోయ రమేశ్, వయసు 26 సం .లు, తండ్రి పేరు బోయ మహానంది, మరాటి వీధి, ఆదోని టౌన్. 4. . రాజేష్, వయసు 38 సం .లు, తండ్రి పేరు ఎస్. సంజీవ రెడ్డి, గౌరీబిధనూర్, చిక్కబల్లాపూర్, కరా?టక, ప్రస్తుత నివాసము పురువంకర, 302, యలహంక, మదర్ డైరీ, బెంగళూరు సిటి.




5. చుండి శ్రీనివాస రావు ఏ నాయుడు, వయసు 48 సం .లు, తండ్రి పేరు శ్రీరాములు, ఎద్దులూరిపాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ఒంగోల్ జిల్లా, ప్రస్తుతం నివాసం మంగమూరు రోడ్, ఒంగోల్ టౌన్. 6. అడ్డాల కల్యాణ్, వయసు 33 సం, తండ్రి పుల్లయ్య, సత్యనారాయణపురం, ఒంగోల్ టౌన్, 7. రఘు ఆచారిఅయిజ, ప్రస్తుతం హైదరాబాద్.

**ముఖ్య గమనిక...** వీరు ఆడుతున్న క్రికెట్ బెట్టింగ్ యాప్స్ 1. నేషనల్ ఎక్స్చేంజ్ 9 2. రాధే ఎక్స్చేంజ్ , 3. వజ్రా ఎక్స్చేంజ్, 4. నేషనల్ 777, 5. మోర్ ఎక్స్చేంజ్ ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి సాంకేతికత సహాయంతో క్రికెట్ బుకీలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరచిన ఆదోని డిఎస్పీ హేమలత ని , ఆదోని ఒన్ టౌన్ సిఐ శ్రీరామ్ , ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మునిస్వామి, రంగస్వామి, ఏకవీర, ఫక్కీరప్ప, హుస్సేన్ భాషాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రత్యేకంగా అభినందించారు.

# అహల్యబాయ్ హెూల్కర్ 300 జయంతి వేడుకలు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 31 ఏమ్మిగనూరు అసెంబ్లీ కో కన్వీనర్ తోగట నరసింహులు ఆధ్వర్యంలో రాణి అహిల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలు ఎమ్మిగనూరు అసెంబ్లీ కార్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో తోగట నరసింహులు మాట్లాడుతూ ఎక్కడ రాజులు రాజ్యాలు నిర్మాణం చేశారో,అక్కడ అహల్యాబాయి శ్రద్ధా సేవా సామ్రాజ్యలను నిలబెట్టారు. కత్తులతో కాదు,న్యాయం,పరోపకారంతో ఆమె చరిత్రను లిఖించారు. ఆమె ఒక రాణి కాదు,రాజ సింహాసనాన్ని ఒక తపోభూమి గా తీర్చి దిద్దారు. అహల్యా బాయి జీవిత చరిత్ర మహిళా నాయకత్వానికి ఒక సజీవ పాఠశాల. అహల్యాబాయి నారీ శక్తికి శ్రేష'తమ మూర్తిమంతురాలు అహల్యబాయి మందిరాలు మాత్రమే నిర్మించలేదు.సంస్క ృతిని వ్యాపింప చేశారు. ఆమె రాజకీయాలు చేయలేదు.ధర్మ రాజ్యాన్ని నడిపింది. ఎక్కడెక్కడ దేవాలయాలు కూల్చి వేయబడ్డాయో అక్కడికి ఆమె నీడ ప్రవేశించింది.జీరనోద్ధారణ చేసింది. ఆమెకు ఉన్న ఒకే ఒక బలం ఏమిటంటే ప్రజల పట్ల ఆమెకున్న నిస్వార్థ ప్రేమ. అహల్యాబాయి ధార్మిక ద ృష్టిలో సంకుచితం కాదు సమభావం చూసే విశాల హ ృదయం ఉంది. తన పరిపాలనా కాలంలో అత్యంత దూర ద ృష్టి కలిగిన పాలకురాలు. న్యాయ ప్రియత,ధర్మపరాయణత అనే కాగడ ధరించిన వనిత. రాజకీయంలో ఆధ్యాత్మిక భావాలను ఎలా పొందు పరచాలో ఆమెకు బాగా తెలుసు. ఇన్నేళ్లు మరుగున పడిన ఆమె చరిత్రను మన కుటుంబాల్లో తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జగ్గాపురం ఈరన్న , పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాజేశ్వరి, రాజశేఖర్ స్వామి, తిమ్మప్ప, మౌనేష్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం"

కర్నూలు పల్లె వెలుగు.....ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందరమెుగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్. శాంతి కళ ఆధ్వర్యములో అవగాహన ర్యాలీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ఆశా కార్యకర్తలతో మరియు కార్యాలయ సిబ్బందితో నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖదికారీగారు ప్రోగ్రాం అధికారులతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31 వ తేదీన "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకొంటున్నామని అందులోభాగంగా ఈ సంవత్సరం "పొగాకు వినియోగంపై పరిశ్రమ ఉపయోగించే మోసపూ రిత ప్రణాళికలను బహిర్గతం చేయడం " అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సరదాగా మొదలయ్యే ఈ అలవాటు తరువాత దుర్వాసనంగా మారి ప్రాణాలు తీస్తోందన్నారు పొగ త్రాగడం వలన క్యాన్సర్ ,పొగాకు ఉత్పతతుల సేవల వలన ప్రమాదకర వ్యాదులు వస్తాయని అన్నారు.పొగాకు సేవించడం ద్వారా నోటి దుర్వాసన, గొంతు వ్యాధులు, ఊపిరి తిత్తుల ఇనెూక్షన్, కఫం, దగ్గు, ఆయాసం, రక్తపోటు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇంట్లోని కుటుంబ సభ్యుల్లో ఒకరు తాగిన అది ఇంటిల్లిపాది ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని అన్నారు.సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల చట్టం ప్రకారం బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్, విద్యాసంస్థలు, సినిమా హాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు రద్దిగా ఉండే ప్రాంతాల్లో పొగత్రాగడం నిషేధం అని తెలిపినారు. విద్యాసంస్థల పరిసరాల్లో వంద గజాలలోపు పొగాకు ఉత్పత్తులు విక్రయించడం, 18 సంవత్సరములలోపు వారికి పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నిషేధం, దీనిని అతిక్రమించిన వారికి 200 రూపాయలు జరిమానాతో వారికి జైలు శిక్ష విధిస్తారని తెలిపారు.అనంతరం ఆశా కార్యకర్తలతో పొగాకు ఉత్పత్తుల వలన వచ్చు అనర్థాలను గురించి ప్రతిజ్ఞ చేయించినారు, ఈ కార్యక్రమములో జిల్లా అసంక్రామిత వ్యాధుల విభాగపు అధికారి డాక్టర్. శైలేష్ కుమార్ గారు, వివిధ విభాగపు అధికారులు డాక్టర్. నాగప్రసాద్, డాక్టర్. రఘు. డాక్టర్. ఉమా, డాక్టర్. రామ శిరీష, డాక్టర్. నిస్సి గ్రేస్,డెమో శ్రీనివాసులు శెట్టి , డిప్యూటీ డెమో చంద్రశేకర రెడ్డి ,డి పి ఒ విజయరాజు, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్, స్టాఫ్ సైకాలాజిస్ట్ చంద్రశేఖర్ , సోషల్ వర్కర్ సోమశేఖర్ స్వామి , ప్రసాద్, పద్మావతి , కన్సల్టెంట్ మల్లికార్జున ,ఆశా కార్యకర్తలు మరియు ప్రొ జెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.




# ఎడిఫై స్కూల్ ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 31 క్యాంపస్‌లో విద్యార్థులకు అదుతేమైన విద్యా వాతావరణం అవసరం.. మంత్రి మండిపల్లి ప్రొద్దుటూరులో నూతనగా స్థాపించబడిన ఎడిఫై స్కూల్ డే కమ్ రెసిడెన్షియల్ క్యాంపస్ ప్రారంభ కార్యక్రమం శనివారం నాడు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై, స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, ఎడిఫై స్కూల్ ప్రొద్దుటూరు ఛైర్మన్ వై. అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. క్యాంపస్‌లో విద్యార్థులకు అదుతేమైన విద్యా వాతావరణం, ఆధునిక తరగతి గదులు, క్రీడా మైదానాలు, వసతి గ ృహాలు వంటి అన్నివిధాలా సదుపాయాలతో ఈ స్కూల్‌ను తీర్చిదిద్దారని మంత్రి తెలిపారు.

# కిమ్స్ కర్నూలులో డిసెన్సిటైజేషన్ థెరపీ విజయవంతం

**కిడ్నీ ఫెయిల్యూర్ పేషెంట్ కి కొత్త చికిత్స**
**నంద్యాల యువకుడికి విపరీతంగా పెరిగిన యాంటీబాడీలు**
**వాటిని నియంత్రించి.. జీవన్‌దాన్ ద్వారా కిడ్నీ మార్పిడి**
**కెడావర్ దానాల్లో ఇలాంటివి చేయడం అత్యంత అరుదు**
**విజయవంతంగా చేసిన సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అనంతరావు**

కర్నూలు, పల్లె వెలుగు. ...శరీరంలో యాంటీబాడీలు బాగా ఎక్కువగా ఉంటే అవయవ మార్పిడి సాధ్యం కాదు. సమీప బంధువుల నుంచి అవయవాలు తీసుకుంటే యాంటీబాడీలను తగ్గించి వెంటనే మార్చవచ్చు. కానీ జీవన్‌దాన్ ద్వారా అయితే అవయవాలు ఎప్పుడు వస్తాయో తెలియదు కాబట్టి అలా చేయలేరు. అయినా.. విజయవంతంగా యాంటీబాడీలు తగ్గించి, అవి పెరగకుండా మందులు వాడుతూ, జీవన్‌దాన్ ద్వారా కిడ్నీ దొరకగానే దాన్ని మార్చిన ఘనత కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి దక్కింది. ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అనంతరావు నేతృత్వంలో చేసిన ఈ వినూత్న, అత్యంత అరుదైన చికిత్స నంద్యాలకు చెందిన యువకుడి ప్రాణాలు కాపాడింది. ఈ కేసు వివరాలు, చేసిన చికిత్స విధానాన్ని ఆయన వివరించారు.

నంద్యాలకు చెందిన 27 ఏళ్ల సాయికి మూడేళ్లుగా కిడ్నీ సమస్య ఉంది. ఐజీఏ నెఫ్రోపతి కారణంగా అతడి కిడ్నీలు పాడైపోయాయి. మూడేళ్లుగా డయాలసిస్ మీద ఉండి, జీవన్‌దాన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, ఈ మధ్యలో అతడికి రక్తమార్పిడి చేయడంతో శరీరంలో యాంటీబాడీలు తయారయ్యాయి. సాధారణంగా ఈ యాంటీబాడీలను ఎంఎఫ్ఐ అనే ప్రమాణంలో కొలుస్తారు. 3000 ఎంఎఫ్ఐ లోపు ఉంటేనే అవయవమార్పిడి విజయవంతం అవుతుంది. అదే 5000 దాటితే అప్పుడు రోగిని హైలీ సెన్సిటైజ్డ్ అంటారు. అప్పుడు అవయవాలు మార్చలేం. కానీ, ధనుంజయను పరీక్షించినప్పుడు అతడికి యాంటీబాడీలు ఏకంగా 16000 ఎంఎఫ్ఐ ఉన్నాయి. దానికితోడు అతడు జీవన్‌దాన్‌లో పేరు నమోదుచేసుకుని కిడ్నీ కోసం ఎదురుచూస్తున్నాడు. ఆరు నెలల క్రితం తొలిసారి అతడు వచ్చినప్పుడు యాంటీబాడీలు తగ్గించడానికి 15 రోజులు చికిత్స చేశాం. ముందుగా ప్లాస్మా మార్పిడి చేపట్టాం. దానిద్వారా శరీరంలో ఉన్న చెడు యాంటీబాడీలను తొలగించాం. తర్వాత ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్లు ఇచ్చాం. ఈ తరహా చికిత్సను డీసెన్సిటైజేషన్ అంటారు. ఇలా చేయడం వల్ల అతడి శరీరంలో యాంటీబాడీల స్థాయి బాగా తగ్గింది. అప్పటికప్పుడు కిడ్నీ అందుబాటులో లేకపోవడంతో.. అవి మళ్లీ పెరగకుండా ఉండేందుకు



రోగనిరోధక శక్తిని అణిచివేసే మందులు వాడాం. సుమారు 6 నెలల తర్వాత తాజాగా అతడికి జీవన్‌దాన్ ద్వారా కిడ్నీ అందుబాటులోకి వచ్చింది. అతడిని మరోసారి పరీక్షించగా యాంటీబాడీలు తగిన స్థాయిలోనే ఉన్నట్లు తేలింది. దాంతో వెంటనే అతడికి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశాం. అది విజయవంతం అయ్యింది, ధనుంజయ పూర్తిగా కోలుకుని ఇంటికి వెళ్లాడు. సాధారణంగా ఇప్పటివరకు లైవ్ డొనేషన్ల విషయంలోనే ఇలా డీసెన్సిటైజేషన్ చేస్తున్నారు. కెడావర్ డొనేషన్ల విషయంలో ఎలా చేయాలన్నది ఇప్పటివరకు మెడికల్ జర్నల్లలో కూడా లేదు. తొలిసారిగా ఈ తరహా చికిత్సను కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో చేశాం. ఇక్కడ మేం చేసిన ఈ పద్ధతి గురించి త్వరలోనే మెడికల్ జర్నల్‌లో కూడా ప్రచురితం కానుంది. ఇలాంటి అత్యంత సంక్లిష్టమైన కేసులకు కూడా కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో విజయవంతంగా అవయవమార్పిడి చేయగలం" అని డాక్టర్ అనంతరావు తెలిపారు.

## శనివారం పూజలు అందుకున్న శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి.



రుద్రవరం. పల్లె వెలుగు.: మండల కేంద్రం రుద్రవరం-అప్పనపల్లి గ్రామాల ప్రధాన రహదారిలో వెలసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి శనివారం భక్తులచే ఘనంగా పూజలు అందుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి అలాగే పలు జిల్లాల నుంచి దర్శనార్థం వచ్చిన భక్తాదులందరికీ ఆలయ నిర్వాహకులు సింగతల మధుసూదన్ రెడ్డి, ఎల్వి రంగనాయకులు శెట్టి, కానాల ఈడిగ నరసింహులు తీర్థ ప్రసాదాలను, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ భక్తులలో శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి కొలువై భక్తులు కోరే కోరికలను తీరుస్తూ నిత్య కళ్యాణం పచ్చతరుణంలో శోభాయ మానంగా విరాజిల్లుతూ కొలువై ఉన్నాడు.

## పొగాకు మన శరీరంలోని అవయవాలను నాశనం చేస్తుంది..... డాక్టర్ బాబు,




రుద్రవరం. పల్లె వెలుగు.: పొగాకు మన శరీరంలోని అవయవాలను నాశనం చేస్తుందని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాబు తెలిపారు. శనివారం ప్రపంచ పొగాకు దినోత్సవం సందరరేగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ బాబు మాట్లాడుతు చుట్ట, బీడీ, సిగరెట్ ,గుట్కా ,పాన్ పరాక్ సేవించడం వలన క్యాన్సర్ మరియు దీరకాలిక వ్యాధులు వస్తాయని సూచించారు. ఊపిరి తిత్తులు, రక్త క్యాన్సర్, జీర?కోశ క్యాన్సర్, మూత్రపిండాల క్యాన్సర్, ప్లీహము క్యాన్సర్, ప్లేగు క్యాన్సర్, గరాశేయ ముక్కు ద్వారా క్యాన్సర్ మొదలగు వ్యాధులు వస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ధూమపానం సేవించడం వలన గుండె జబ్బులు వస్తాయని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సూపర్వైజర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయ్యాలని ముఖ్యమంత్రిని కల్సిన మాల నేతలు

అమలాపురం,చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు.

ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయ్యాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కల్సిన మాలనేతల బృందం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనుకోన మండలం చేయ్యూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కల్సిన మాల నేతల బృందం ఎస్సీ వర్గీకరణపై వేసిన ఏక సభ్య కమిటీ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాల సామాజిక వర్గీయులు ఎస్సీ వర్గీకరణ వల్ల నష్టపోతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కల్సిన మాల



నేతల బృందం ప్రతినిధి ఇసుకుపట్ల రఘుబాబు వివరించారు. ఈ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడుల విష్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధిత దళిత కుటుంబాలకు అండగా నిలబడేందుకు చర్యలు చేపట్టాలని ఇసుకుపట్ల రఘుబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేసారు. మాల నేతలు చెబుతున్న మాటలను విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి మాల సామాజిక వర్గానికి అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడం విశేషం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కల్సిన మాల నేతల బృందంలో ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్?, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, చేయ్యూరు సర్పంచ్ చెల్లి సురేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర డిజిపిగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన హరీష్ గుప్తా





విజయవాడ చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు. రాష్ట్ర డి.జి.పి.గా పూర్తి బాధ్యతలను స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా ను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజా శేఖర బాబు ఐ.పి.ఎస్. హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.ఈ రోజు వారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గా పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర డి.జి.పి. కార్యాలయం నందు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. పోలీస్ కమీషనర్ తోపాటు డి.సి.పి.లు కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్ కె.ఎం.మహేశ్వర రాజు ఐ.పి.ఎస్. డి.జి.పి.గా పూర్తి బాధ్యతలను స్వీకరించిన శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినారు.

# సీఎం ప్రతినెల ఒక జిల్లాలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

**ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు**

ఉండి చీఫ్ బ్యూరో మే 31 పల్లె వెలుగు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష?ంరాజు పాల్గొన్నారు. శనివారం కాళ్ల మండలం పెద్ద ఆమిరం గ్రామంలో రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష?ంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా రఘురామక ృష? రాజు మాట్లాడుతూ జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ఈరోజు పెదఆమిరం గ్రామంలో కలెక్టర్ తో కలిసి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి ప్రతి నెల ఒక జిల్లాలో పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటు న్నారన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఎలా అమలవుతున్నాయి, తీసుకున్న రుణాలతో ఏ విధంగా యూనిట్లు నడుపుతున్నారు అని తెలుసుకోవడానికి గ్రామంలోని జేవీ క్లాత్ ఎంబ్రాయిడరీ యూనిట్ సందర్శించడం జరిగిందన్నారు. ఎలా నడుస్తున్నది, మార్కెటింగ్ ఏ విధంగా ఉంది అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు బయట అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని వ్యాపారాలు చేసి నష్టపోతున్నారని, అలాంటి వారినందర్నీ ప్రభుత్వం ద్వారా బ్యాంకు రుణాలను కల్పించే ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ముందుగా పెద ఆమిరం గ్రామము నుండి మొదలుపెట్టి అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, పంట కాలువలు, డ్రైన్లు, ఆక్రమణలకు గురు అవుతున్నాయని, రోడ్లు



ఆక్రమించుకోవడం వల్ల ట్రాఫిక్ పెరిగి అంతరాయం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తహసిల్దారు సుందర్ సింగ్, ఎంపీడీవో తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శేష జీవితం ఆనందంగా గడపండి.

### నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్.



తిరుపతి చీఫ్ బ్యూరో మే 31పల్లె వెలుగు. ఉద్యోగ జీవితం నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు అందరూ తమ శేష జీవితాన్ని ఎంతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో గడపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య లు అన్నారు. నగరపాలక సంస్థలో షరాబు గా పనిచేస్తున్న శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ నాగేంద్ర, అసిస్టెంట్ ఆడిటర్ లక్ష్మీ సౌజన్య ల ఉద్యోగవిరమణ కార్యక్రమం శనివారం సాయంత్రం రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు మాట్లాడుతూ నగరపాలక సంస్థ లో ఎన్నో ఏళ్లుగా విశేష సేవలు అందించిన వీరు ఉద్యోగ విరమణ పొందడం ఒక వైపు బాధ కల్పించినా, మరో వైపు వారు కొత్త జీవితం ప్రారంభిస్తుండడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నో ఏళ్ళ పాటు ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించారని, ఇకపై శేష జీవితం ఎంతో ఆనందంగా గడపాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనేది సహజమేనని భార్య, పిల్లలు, వారి పిల్లలతో ఆనందంగా గడపాలని అన్నారు. వీరందరి సూార్తితో మరెంతో మంది ఉద్యోగులు విధులు నిర్వహించాలని అన్నారు. వారు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామినర్ రంగయ్య, ఏసిపి లు బాలాజి, మూర్తి, అకౌంటెంట్ రమేష్, మేనేజర్ హసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి



మహానంది మే 31 (పల్లె వెలుగు.):- రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి పకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగ కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె శాస్త్రవేత్త బాలరాజు అద్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం మహానంది మండలంలో నిర్వహించారు.మండలం లోని తిమ్మాపురం,పుట్టుపల్లె,బొల్లవరం గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవెత్తలు ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్దత కార్యక్రమాలపై వివరించారు.భూసారా ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మొతాదును వివరించారు.పచ్చిరొట్ట పైర్లు, జీవ నియంత్రణ పద్ధతులు పాటించి,నాణ్యమైన విత్తనాలను వాడి అధిక దిగుబడులు పొందాలన్నారు.సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఉద్యాన పంటల్లో ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.మేలైన పశు పోషణ యాజమాన్యం చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ఐసిఏఆర్ ఐ ఐ.ఎమ్.ఆర్.శాస్త్రవెత్త డా.శ్రీనివాస్,మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి,మహానంది ఎల్ ఆర్ ఎస్ డా.ధర్మారావు,డీ ఆర్ ఎస్ నంద్యాల ఏడిఏ సరళమ్మ,విహెచ్ఏ రాజేశ్వరి, విహెచ్ఏ చంద్రశేఖర్,మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలి.. ఎం సి పి ఐ (యు ), సిపిఐ (ఎం.ఎల్ ) లిబరేషన్ పార్టీలు



మిడుతూరు మే 31( పల్లె వెలుగు. మండల పరిధిలోని పీరు సాహెబ్ పేట గ్రామ లోని ఉపాధి హామీ పనులను సందర్శించిన వామపక్ష పార్టీలైన %వీజూ×(ఖ) జూ×(మీా%) లిబరేషన్ పార్టీల నాయకులు కూలీలతో చట్టం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందరరేగా భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) %వీజూ×(ఖ%) జిల్లా కన్వీనర్ పాతకోట లాజరస్ సిపిఐ ఎంఎల్ (లేబరేషన్) పార్టీ జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2005లో వామపక్ష పార్టీల బలముతో యూపీఏ ప్రభుత్వం కూలీల వలస నివారణకై ఉపాధి హామీ చట్టం వచ్చినదని నేడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్యం చేస్తున్నారని ఈ చట్టాన్ని కూలీలే కాపాడుకోవాలని ఉపాధి హామీ చట్టం కొరకు పోరాటాలు చేసి పెండింగ్ బిల్లులు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు డివిజన్ కార్యదర్శి లింగాల శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు సోమన్న కూలీలు వెంకటేశ్వర్లు మల్లేశ్వరమ్మ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన నాగరాజుకు ఘన సత్కారం



మహానంది మే 31 పల్లె వెలుగు.- మహానంది దేవస్థానంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవి విరమణ పొందిన సూపరిండెంట్ అడవి నాగరాజు కు పదవి విరమణ సత్కార సభను మహానంది దేవస్థానం అధికారులు నిర్వహించారు. మహానంది దేవస్థానం పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,నీలకంఠేశ్వర రాజు,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి లు నాగరాజు దంపతులను ఘనంగా సత్కరించారు.వారు మాట్లాడుతూ తనకు కేటాయించిన విధులను అంకితభావంతో విధులు నిర్వహించేవారన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బత్తుల నాగభూషణం,దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవాన్ని జయ ప్రదం చేయండి. గంగుల బీజేంద్ర నాథ్ రెడ్డి



దొర్నిపాడు మే 31 పల్లె వెలుగు. తెలుగుదేశం ప్రభుత్వం యొక్కవెన్ను పోటు దినోత్సవాన్ని జయప్రదం చేయాలనీ మాజీ యమ్ యల్ ఎ గంగుల బీజేంద్రనాథ్ రెడ్డి ప్రజలకు పిలుపు ఇచ్చారు . శనివారం దొర్ని పాడు మండల కేంద్రం లోనిమండల వైసీపీ నాయకుడు బత్తుల నాగేశ్వరావు యాదవ్ స్వగృహం లో మండల వైసిపి నాయకులు కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా గంగుల బీజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వము అధికారం లోకి వచ్చి సంవత్సరం కావస్తున్న. సూపర్ సిక్స్ పథకాలాను గాలికి వదిలి వేసారన్నారు. మహిళకు 1500 తల్లికి వందనం, నిరుద్యోగ భృతి ఏమైందో చెప్పాలన్నారు, ఇప్పటికే ప్రజలకు చంద్రబాబు నిజ స్వరూపం అర్థం అయిందన్నారు. ప్రజలకు మేలు చేకూ ర్చాలని రేషన్ ఇంటి ఇంటికి అందిస్తే. దాన్ని రద్దు చేసి పేదలకు అన్యాయం చేశారన్నారు, ప్రతి కార్యకర్త బైకులతో ఆర్లగడ్డకు వచ్చి అక్కడి నుండి తాసిల్దార్ కార్యా లయం ఎంపీడీవో గారాలకు వెళ్లి ప్రభుత్వ పనితీరుపై వింత పత్రాలు అందజే యాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు భూమా చెంచిరెడ్డి, ఇంజ నీర్ శివరామిరెడ్డి,మనోహర్ రెడ్డి., లక్ష్మి రెడ్డి , వెంకటసుబ్బ నాయుడు,నర్సి రెడ్డి, , మోహన్ నాయుడు కొండాపురం డీలర్ శివడు, విషు?,శివరాం రెడ్డి.ఇంకావైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రుద్రవరం లో ఘనంగా శ్రీ మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ట



రుద్రవరం ప్రతినిధి మే 31 పల్లె వెలుగు.: రుద్రవరం గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆంజనేయ స్వామి మరియు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8:10 గంటలకు మిథున లగ్న శుభ ముహూర్తాన్ని అనుసరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా కలశ పూజ, మహాస్నపనం, ధాన్యాధివాసం వంటి సంప్రదాయ క్రియలు వైభవంగా జరిపారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి యంత్రం మరియు విగ్రహాన్ని ప్రతిష‘ంచి, అమ్మవారిని అర్చకులు శాస్త్రోక్తంగా ఆవాహన చేసి పూజించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి విశేష అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేళ లక్ష్మీ గణపతి, రుద్ర, సుదర్శన, మహాలక్ష్మి, నవగ్రహ హెూమాలు ఘనంగా చేపట్టారు. మహా పూరా?హుతితో కార్యక్రమాన్ని సంపూర?ం చేశారు. అనంతరం భక్తులకు మంగళహారతి నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రుద్రవరం గ్రామం పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మహిళలు అమ్మవారికి వడిబియ్యాన్ని సమర్పిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని అర్చకులు శ్రీ రామడుగు కౌశీ విశ్వనాథ శర్మ మరియు శ్రీ శేషఫణి శర్మ శాస్త్రోక్తంగా నడిపించారు.

## కొలనుభారతిదేవి క్షేత్రంలో సాముహిక అక్షరాభ్యాసాలు



కొత్తపల్లి- పల్లె వెలుగు. : పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలనుభారతిదేవి క్షేత్రంలో సాముహిక అక్షరాభ్యాసాల వేడుక జరిగింది. జేష్ట మాసం దశమి శనివారం అయినందువల్ల అమ్మవారికి ఉదయం పంచసూక్తములతో అభిషేకం మంగళ హారతి కార్యక్రమాలు ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ నిర్వహించారు. అదేవిధంగా సుధూర ప్రాంతాలనుంచి వచ్చిన చిన్నారులకు బీజాక్షరాలు రాయించి సాముహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు. సుమారు 28 అక్షరాభ్యాసాలు ఆలయ పురోహితులు నిర్వహించారు.

# కానిస్టేబుల్ మెయిన్స్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు ...

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్.**
**అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత.**
**కెమరాలు , డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ.**
**పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి.**
**హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి.**
**కర్నూలు కేంద్రంలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు పరీక్షకు హాజరు కానున్న మొత్తం 7,588 మంది అభ్యర్థులు.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1 వ తేది ఆదివారం పోలీసు కానిస్టేబుల్ (సివిల్,ఎపిఎస్పీ) అభ్యర్థులకు మెయిన్స్ రాత పరీక్షలను కర్నూలు పట్టణం లోని 16 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఈ పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా ఎస్పీ సూచనలు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండే పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు. ఉదయం 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితులలోనూ పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరన్నారు. హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నులను తెచ్చుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తారన్నారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, మరియు ఇతర వస్తువుల పరీక్ష హాల్లోకి అనుమతించబోమన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమరాలు మరియు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.అన్నీ పరీక్ష కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధి లోని జిరాక్స్ మరియు కంప్యూటరు కేంద్రాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కర్నూలులో మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 7,588 మంది అభ్యర్థులు మెయిన్స్ రాత పరీక్ష వ్రాస్తున్నారని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఏలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**16 పరీక్ష కేంద్రాలు...**

1) జి.పుల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ (అటానమస్), సెంటర్-ఏ, నంద్యాల రోడ్, కర్నూలు,
2 ) జి.పుల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ (ఎ), సెంటర్-బి, నంద్యాల రోడ్, కర్నూలు, 3) జి.పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, నందికొట్కూర్ రోడ్, వెంకయ్యపల్లి (అటానమస్), కర్నూలు, 4) రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్, లక్ష్మీపురం (ఎ), వెంకాయపల్లి దగ్గర, నందికొట్కూర్ రోడ్, కర్నూలు
5 ) సెయింట్. జోసెఫ్స్ డిగ్రీ కాలేజ్, సెంటర్-ఏ, , కర్నూలు 6) సెయింట్. జోసెఫ్స్ డిగ్రీ కాలేజ్, సెంటర్-బి, కర్నూలు 7) మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్, సెంటర్-ఏ, ఎ-క్యాంప్, కలెక్టరేట్ వెనుక, కర్నూలు,8) మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్, సెంటర్-బి, ఎ-క్యాంప్, కలెక్టరేట్ వెనుక, కర్నూలు, 9 ) డా. కె.వి. సుబ్బా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు (ఎ), ఎన్ హెచ్-44, కర్నూలు, 10) మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్షియల్ స్కూల్, సెంటర్-ఏ, ఎన్ హెచ్-44, గుత్తి రోడ్, 11) మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్షియల్ స్కూల్, సెంటర్-బి, కర్నూలు.12) ఎథీనా స్కూల్, హోటల్ కోనీ రెంట్ డైవ్ దేవరపాడు కర్నూలు 13) డా. కె.వి. సుబ్బా రెడ్డి స్కూల్ , దూపాడు (అటానమస్), కర్నూలు , 14) డా. కె.వి. సుబ్బా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, దూపాడు (అటానమస్), కర్నూలు 15 ) బృందావన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, పెద్దటేకూర్,కర్నూల్, 16) శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల, గాయత్రి ఎస్టేట్, కర్నూలు.



## పదవి విరమణ పొందిన డిపిఓ ఎఓ, సిఐ, ఎస్సైలు, ఎఎస్సైలను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సుదీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవీ విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

**ఈ సందర్భంగా శనివారం పదవి విరమణ పొందిన**

1) కర్నూలు డిపిఓ ఎఓ - ఎ. విజయ్ కుమార్ నాయుడు , 2) సిఐ - బి. సుగుణ కుమారి , 3) కర్నూలు సిసియస్ ఎస్సై - రావూఫ్, 4) కర్నూలు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై - ఎ. కొండయ్య 5) కర్నూలు పిసిఆర్ ఎస్సై - బి. ఉమాపతి. 6) కర్నూలు పిసిఆర్ ఎస్సై - ఎస్ పి మహబూబ్ భాష 7) ఆదోని తాలుకా ఎ ఎస్సై - కె.జె. ఎల్ . నారాయణ లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవీవిరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, ఆర్ ఐ నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల్ రాజు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి వేతనాలు చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.**



కర్నూలు బ్యూరో ఆదోని రూరల్ కర్నూలు జిల్లాలో సుమారు 8 వారాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆదోనిలో జరిగిన వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుండి ఈరోజు వరకు ఉపాధి వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, ఉపాధి కూలీలను నష్టం చేస్తుందన్నారు. ఒకపక్క చాలీచాలని వేతనాలు, మరోపక్క నెలలు గడుస్తున్న వేతనాలు చెల్లించకుండా పెండింగ్లో పెట్టడం ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం చేస్తున్న కుట్ర లాగా కనిపిస్తుంది అన్నారు. ఉపాధి హామీ కూలీల ఐక్యంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న ,సహాయ కార్యదర్శి తిక్కన్న, ఆదోని, పెద్దకడుబూరు, కౌతాళం, కోసిగి మండలాల ముఖ్య కార్యకర్తలు శ్రీనివాసులు, నాగేంద్ర, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శివకుమారయ్య సేవలు మరువలేనివి

**సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో డివిజనల్ పిఆర్ఓ శివకుమారయ్య సేవలు మరువలేనివని సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ తెలిపారు..శనివారం సాయంకాలం సమాచార శాఖ ఉపసంచాలకులు కార్యాలయంలో పదవి విరమణ పొందిన డివిజనల్ పిఆర్ఓ శివకుమారయ్య కి సమాచార శాఖ ఉప సంచాలకులు, సిబ్బంది ఘనంగా పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు.. ఈ సందర్భంగా ఉప సంచాలకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు.. 40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా ఎనలేని సేవలు చేశారన్నారు... ఉద్యోగరీత్యా అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాలలో పనిచేసే సుదీర్ఘ సేవలు అందించారన్నారు.. ఆయన క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతికక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉపసంచాలకులు కోరారు. అనంతరం సిబ్బంది శాలువాలతో ఆయనను సన్మానించారు..



కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దివాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ ఫర్హానా, లైబ్రేరియన్ నరసింహులు, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ వీరభద్రుడు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి...!!!



**పాణ్యం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జూన్ 4వ తారీఖున జరగబోయే వెన్నుపోటు దినోత్సవం సందర్భంగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి ఇంటి దగ్గర నుండి కల్లూరు తహసీల్దార్ (ఎమ్మార్వో) ఆఫీస్ వరకు జరిగే ర్యాలీలో ప్రతి ఒక్కరూ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి వెన్నుపోటు దినం" పై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పాణ్యం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు. వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులుకాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రజలతో కలిసి వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమం.

**అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు**

**చంద్రబాబు ఏడాది విధ్వంసాలు** 1.అరాచకాలు దుర్మార్గాలు–అధికార దుర్వినియోగం, తప్పుడు కేసులుచంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన క్షణం నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలికొదిలేశారు. వైయస్సార్ సీపీ శ్రేణులపై కక్ష సాధింపులే లక్ష్యంగా పాలన సాగుతోంది. హత్యలు, దాడులు, విధ్వంసాలు నిత్యకృత్యమయ్యాయి.ఏడాది పాలనలో రాష్ట్రంలో వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై 766 హత్యలు, హత్యాయత్న ఘటనలు జరిగాయి. వీరిలో 390 హత్యకు గురయ్యారు. వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై 2,466 అక్రమ కేసులు పెట్టారు. 500 మందిని జైల్లో పెట్టారు. 440 మంది సోషల్ మీడియా యాక్టవిస్టులపై అక్రమ కేసులు పెట్టారు. వారిలో 79 మందిని జైలుకు పంపించారు.దళితుల వెలివేతలు, సాంఘిక బహిష్కరణ వంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా అనేక మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో టీడీపీకి బలం లేకపోయినా వైయస్సార్ సీపీ సభ్యులను సంతలో పశువుల్లా కొనేసి అధికారాన్ని చేజిక్కించుకుంటున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి భద్రత విషయంలో కూటమి సర్కారు కుట్రలు చేస్తోంది. వ్యక్తిగత భద్రతను కుదించడంతో పాటు వైయస్ జగన్కేసుల మాతకు అధికార దుర్వినియోగం చంద్రబాబు 2014 -19 మధ్య లిక్కర్, ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్),ఐటీ, అసైన్డ్ ల్యాండ్, స్కిల్, శాండ్, మైనింగ్ స్కాంలలో అడ్డంగా దొరికిపోయారు. ఈ స్కాంల నుంచి తప్పించుకునేందుకు ఇప్పుడు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. 2.రెడ్ బుక్ రాజ్యాంగం అమలు దిగజారిన లా అండ్ ఆర్డర్: వైయస్సార్ సీపీ నేతలపై అక్రమ కేసులతో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలకు వేధింపులు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, వల్లభనేని వంశీ, సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి నెలల తరబడి జైల్లో ఉంచింది.అక్రమ మైనింగ్ అంటూ మే 26, 2025న కాకాని గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేసింది.వైయస్సార్ సీపీకి చెందిన దళిత నేతలు మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ తదితరులపై అక్రమ కేసులు బనాయించారు. ఐఏఎస్, ఐపీఎస్లను జైల్లో పెట్టడం ఆంధ్రప్రదేశ్చరిత్రలోనే లేదు, కానీ కూటమి ప్రభుత్వం అధికారులపై రెడ్ బుక్ రాజ్యాంగం ప్రయోగించింది. దాదాపు 199 మంది పోలీసు అధికారులకు కూటమి ప్రభుత్వం పోస్టింగ్లు ఇవ్వకుండా వీఆర్ లో పెట్టింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో ఎలాంటి అనలు అవకతవకలు జరగనే లేదు. అయినా సరే ఏమాత్రం ఆధారాలు లేని ఒక ఫాల్స్ కేసును లిక్కర్ స్కాం పేరుతో కూటమి ప్రభుత్వం తెరమీదకు తెచ్చింది. ఈ కేసులో మాజీ ప్రభుత్వ ఐటీ సలహాదారు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రముఖ సిమెంట్ కంపెనీ వికాట్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను అరెస్టు చేసి విచారణ పేరుతో తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి ఇప్పుడు రిటైర్డ్ ప్రభుత్వాధికారులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డిలను అరెస్టు చేశారు.ఛానల్ ప్రసారాల నిలిపివేత మీడియాపై నిరంకుశత్వం:శాసన మండలి సాక్షిగా మంత్రి నారా లోకేష్ ఘోర వైఫల్యాలను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తుంటే ఆయనకు కోపమొచ్చింది. రెడ్ బుక్ రాజ్యాంగం బయటకు తీసి ప్రముఖ టీవీ ఛానళ్లకు చట్టసభల ప్రత్యక్ష ప్రసారాలను నిలిపేశారు.

**మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, అరాచకాలు** కూటమి ప్రభుత్వంలో మహిళలు చిన్నారులపై లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు భారీగా పెరిగిపోయాయి. మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానం దక్కడం రాష్ట్రంలో శాంతిభద్రతలు కనుమరుగయ్యాయన్న దానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది.

**4. పాలనా వైఫల్యాలు** వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం రూపొందించిన సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం దాగానే నిర్వీర్యం చేసింది.వైయస్ జగన్ పాలనలో గ్రీవెన్స్ పరిష్కారానికి ప్రత్యేక మెకానిజం ఏర్పాటు చేస్తే.. నేడు కూటమి పాలనలో అది పార్టీ ప్రచార కార్యక్రమంగామారిపోయింది. చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం విజయవాడ వరదల్లో 47 మంది మృతి చెందారు.ఆలయాల్లో అపచారాలుఅత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూపై దారుణంగా దుష్ప్రచారం చేశారు. తిరుమల తొక్కిసలాట, సింహాచలంలో గోడ కూలి భక్తులు మృతి చెందారు. తిరుమల, రాష్ట్రంలోని పలు ఆలయాల్లో తరచూ అపచారాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి కేసులు100 రోజుల్లో రాష్ట్రంలో గంజాయిని కట్టడి చేస్తామని కూటమి నేతలు ప్రగల్భాలు పలికారు. ఏడాది పూర్తి అయినా సరే.. గంజాయి కేసులు విచ్చలవిడిగానమోదవుతున్నాయి. అంతేకాదు కొకైన్ లాంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా రాష్ట్రంలో దొరుకుతున్నాయి.

**5. అంతులేని అవినీతి దుబారు** వైయస్ జగన్ హయాంలో ఇసుక, మద్యం, మైనింగ్ లో పారదర్శక విధానాల వల్ల ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల ఆదాయం సమకూరింది. కానీ గత ప్రభుత్వ విధానాలపై తీవ్ర దుష్ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ల్యాండ్, శాండ్, మైన్, లిక్కర్, మట్టి మాఫియాలకు తెరతీసింది. భూపందేరంరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా ప్రభుత్వ భూములను అస్మదీయులకు కట్టబెట్టేస్తోంది.పీపీపీల్లో అవినీతి రాష్ట్రంలో అవినీతి తారాస్థాయికి చేరింది. యాక్సిస్ఎనర్జీ వెంచర్ఇండియా కంపెనీతో చంద్రబాబు ఒక ఒప్పందం చేసుకున్నారు. ఇది ఏకంగా రూ.11 వేల కోట్ల స్కామ్. ఒక్కో యూనిటధర రూ.4.60. అదే వైయస్సార్ సీపీ హయాంలో సెకితో కుదుర్చుకున్న ఒప్పందం యూనిట్విద్యుత్రూ.2.49 మాత్రమే. అమరావతి పేరిట అంతులేని అవినీతి అమరావతి నిర్మాణపనుల్లో అవినీతి అంతేలేదు. ఇదే అమరావతిలో పనులకోసం 2018లో కూడా టెండర్లు పిలిచారు. అప్పుడు ఖరారైన టెండర్ల విలువ రూ.41,170.78 కోట్లు. ఇందులో రూ.5,587.28 కోట్ల పనులు అయ్యాయి. ఆ బిల్లుల్లో చంద్రబాబు ఖర్చు ఇదే. ఈ పనులు పోగా మిగిలిన పనుల విలువ రూ.35,583 కోట్లు. ప్రస్తుతం ఈ పనుల విలువను అమాంతంగా పెంచేసి, దోపిడీ చేస్తున్నారు.12 నెలల్లో 175 రహస్య జీవోలు ప్రతిపక్షంలో ఉండగా పారదర్శకతపై లెక్చర్లు దంచిన కూటమి నేతలు తాము అధికారంలోకి వచ్చాక అడ్డగోలుగా రహస్య జీవోలు జారీ చేస్తున్నారు. అక్రమ బియ్యం రవాణాకు ఊతం.. సీజ్ ద షిప్ నాటకం రేషన్ బియ్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రోజుల తరబడి సీజ్ ద షిప్ హై డ్రామా నడిపించారు.మూడు విమానాలు.. మూడు హెలికాప్టర్లతో డ్రామాలు రాష్ట్రంలో కూటమి నేతల గగన విహారానికి కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. ఒకవైపు సంక్షేమ పథకాలకు డబ్బులివ్వలేమంటూనే తమ విమానయానానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు 6.ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం.. రాష్ట్రం అప్పుల కుప్ప రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేస్తూ చంద్రబాబు కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. ఏడాది కూడా గడవక ముందే రాష్ట్ర ప్రజలపై భారం మోపుతూ రూ.1,37,546 కోట్లు అప్పులు చేశారు.చంద్రబాబు అప్పుల కోసం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాడు.

**7. హామీలు గాలికి..** సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ హామీలిచ్చిన చంద్రబాబు సర్కార్.. అధికారంలోకి రాగానే వాటిని అటకెక్కించింది. ఏ ఒక్క పథకం అమలు చేయకుండా, హామీలు నెరవేర్చకుండా ఏడాది కాలం గడిపేసింది. హామీలకు చిల్లు పెడుతూ అన్ని వర్గాలనూ వంచించింది.అమ్మ ఒడి కింద గత ఏడాది ప్రతి పిల్లాడికీ రూ.15వేలు బాకీ.ఈఏడాది ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఎంతమందికి ఇస్తారో తెలియదు.ఆడబిడ్డ నిధికి ప్రతి మహిళాకూ రూ.1500 అన్నారు. 2 బడ్జెట్లలో ఎంత ఇచ్చారంటే.. బోడి సున్నా. గత ఏడాది రూ.18వేలు బాకీ, ఇప్పుడు ఇవ్వనని చెప్తున్నాడు.యువగళం కింద నిరుద్యోగులకు రూ.3వేలు ప్రతినెలా చొప్పున, గత ఏడాది రూ.36వేలు బాకీ. ఈ ఏడాది ఆ ఊసే ఎత్తడంలేదు.ఉచిత బస్సు అదిగో... ఇదిగో.. అంటున్నారే కాని. ఇవ్వడంలేదు. 50 ఏళ్లకే పింఛన్, ఇంతవరకు అమలు చేయలేదు. రైతు భరోసా కింద గత ఏడాది రూ.20వేలు బాకీ. ఈ ఏడాది సీజన్ వస్తున్న అమలు కావడంలేదు. దీపం రాష్ట్రంలో 1.59 కోట్ల యాక్టివ్ డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయిఉచిత బస్సు అదిగో... ఇదిగో.. అంటున్నారే కాని. ఇవ్వడంలేదు.50 ఏళ్లకే పింఛన్, ఇంతవరకు అమలు చేయలేదు. రైతు భరోసా కింద గత ఏడాది రూ.20వేలు బాకీ. ఈ ఏడాది సీజన్ వస్తున్న అమలు కావడంలేదు. దీపం రాష్ట్రంలో 1.59 కోట్ల యాక్టివ్ డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఏడాదికి రూ.4,000 కోట్లు అవసరం. లక్షలాది మందికి ఎగనామం పెట్టారు.



**8. విద్యారంగం విధ్వంసం:** మనబడి నాడునేడు, ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ, టోఫెల్ రద్దు ఘోర ముద్దగా గోరు ముద్ద, గురుకుల పాఠశాలల్లో అతిసారం సర్కారు బడుల్లో పడిపోయిన విద్యా ప్రమాణాలు, ఉత్తరా?త టీచర్ల బదిలీలలో గందరగోళం.. ఫీజు రీయింబర్స్ మెంట్ సొమ్ము పెండింగ్ వీసీల బలవంతపు రాజీనామాలు.. యూనివర్సిటీల్లో దిగజారిన ప్రమాణాలు ఆరోగ్య రంగం ఆరోగ్యశ్రీ పేరు మార్పు.. నెట్వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్ల బకాయిలుఆరోగ్య ఆసరా ఎత్తివేత

**వైద్య సిబ్బంది నియామకాలు లేవు** 104, 108 వాహనాల డ్రైవర్లకు జీతాలివ్వకుండా సతాయింపు.. వాహనాల కుయ్యో మొర్రో.. విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలకు గ్రహణం, మందు బిళ్లలకూ డబ్బుల్లేవు ఫ్యామిలీ డాక్టర్ ఎత్తేశారు.. ఆరోగ్య సురక్ష శిబిరాలు రద్దు ఆరోగ్యశ్రీని ప్రైవేట్ బీమా కంపెనీలకు కట్టబెట్టి.. పేదలకు వైద్యం దూరం చేసిన సర్కారుకాశా కార్యకర్తల గోడు పట్టని సర్కార్17 మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేసే చర్యలకు పూనుకున్నారు అని అన్నారు.... ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు,పాణ్యం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# జిల్లాలోని 2,37,200 మందికి రూ.103.35 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ





### లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా 1.12.2023 నుండి 31.11.2024 వరకు భర్త మరణించిన 2319 మంది మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జూన్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 200 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.35 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కర్నూలు నగరంలోని దేవనగర్ లో జాన్సీ రాణి, సల్మాబీ లకు వృద్ధాప్య పెన్షన్, తోట మీనాక్షి, ఆది లక్ష్మీ లకు వితంతువు పెన్షన్, నిర్మల, శివ శంకర్ లకు వైకల్య పెన్షన్, షేక్షావలి కి బోదకాలు ట్రీట్మెంట్ కి సంబంధించిన పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు... ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కువ సంఖ్యలో పెన్షన్ లు పంపిణీ చేస్తున్న జిల్లా కర్నూలు జిల్లా అని తెలిపారు.. జూన్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే రాష్ట ప్రభుత్వం పెన్షన్ లను పంపిణీ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. భర్త లేదా భార్య పెన్షన్ తీసుకుంటూ అకస్మాత్తుగా మరణించినట్లయితే వెంటనే వితంతువు పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి పరిగణన లోనికి తీసుకుని అలాంటి వారికి వెంటనే పెన్షన్లు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశారన్నారు. 1.12.2023 నుండి 31.11.2024 వరకు భర్త మరణించిన మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాలో 2319 మందికి జూన్ 12 వ తేదీన వితంతు పెన్షన్ల ను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ తెలిపారు... పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని అద్దె ఇళ్లు అయినట్లయితే ఇంటి పట్టా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. సచివాలయ సిబ్బంది ఒక డ్రైవ్ మోడ్ లో వారి నుండి దరఖాస్తులను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు,డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్ 27 వ వార్డ్ కృష? నగర్,పాత ఎమ్మార్వో ఆఫీసు వెనుక లైన్ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు యువ నాయకులు గౌరు చరిత రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ పింఛన్ అవ్వ తాతలకు ఎంతో భరోసా కల్పిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్బన్ నాయకులు,వార్డ్ నాయకులు కార్యకర్తలు,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలి



### స్వయం సహాయక సంఘాలు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి... జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలని , స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాలులో 6వ జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 43 ప్రాథమిక సహకార సంఘాలు (ప్రాథమిక అగ్రికల్చర్ క్రెడిట్ కమిటీలు) కంప్యూటర్జేషన్ చేయడం జరిగిందని , డిస్టిక్ కోపరేటివ్ బ్యాంక్ లు కూడా ఇతర జాతీయ కమర్షియల్ బ్యాంకుల లాగా లావాదేవీలు , నియమాలు పాటిస్తూ ఆన్ లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నందువలన కొన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ను డిస్ట్రిక్ట్ కోపరేటివ్ బ్యాంకుల కు ట్రాన్స్ఫర్ చేసే చర్యలు మరియు క్రొత్తగా ఖాతాలు తెరిచే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సిసిఆర్ కార్డ్స్ కలిగిన కౌలు రైతులకు సహకార బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. పొలం యజమాని పంట రుణాలు తీసుకుని ఉన్నట్లయితే అతని అకౌంట్ ను హోల్డ్ లో పెట్టి అతనికి మళ్లీ పంట రుణం ఇవ్వకుండా చూడాలని, సీసీఆర్ కార్డు కలిగిన కౌలు రైతుకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.నిరీ?త సమయం తర్వాత కౌలు రైతు సిసిఆర్ కార్డు ను రెన్యువల్ కూడా చేయవలసిందిగా ఆదేశించారు ప్రపంచంలో అత్యధిక ధాన్యపు నిలువలు చేయ తలపెట్టిన ప్రణాళికలో భాగంగా జిల్లా లో 10 మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ (ఎం పీ ఎఫ్ సి) గోడౌన్ ల నిర్మాణాల నిమిత్తం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ గొడౌన్ ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ద్వారా రుణాలు (4 శాతం వడ్డీ తో) మంజూరు చేస్తుందని ఆ రుణాల కు 33 శాతం సబ్సిడీ కూడా ఉంటుందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక బృందాలకు సహకార సంఘ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు లక్షల రూపాయలు రుణానికి 7 శాతం వడ్డీ 5 లక్షలకు 8 శాతం వడ్డీ అంతకంటే ఎక్కువ మొత్తానికి 9 శాతం వడ్డీ ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కమిటీలోకి పిడి ద్వామా మరియు పిడి మెప్మా లను డిసి డిసి లోకి సభ్యులుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరి సభ్యులకు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు.



కోపరేటివ్ సొసైటీ ల నిర్మాణానికి రెవెన్యూ శాఖ స్థలం కేటాయించినప్పుడు జిల్లా పరిషత్ సీఈవో మరియు పిడి ద్వామా ల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల కు అప్రోచ్ రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా ద్వామా విభాగం ఏర్పాటు చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ కర్నూలు జిల్లా మిల్క్ ఫెడరేషన్ సంఘాన్ని 15 రోజుల లోగా స్థాపించవలసినది గా ఇంచార్జ్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశానికి డి సి ఓ రామాంజనేయులు , ద్వామా పిడి వెంకటరమణయ్య , జిల్లా కోపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ మరియు సీఈవో రామాంజనేయులు, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి , పిడి మెప్మా నాగ శివలీల, డిఎం సివిల్ సప్లై నాగ సుధా , మత్స్యశాఖ , మార్కెటింగ్, ఉద్యాన శాఖ , జిల్లా పరిషత్ ఏవో అధికారులు మరియు మొదలగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మ కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుచు, ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలో జూన్ 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు ఎండ్లురి లాజరస్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

# దేశంలోకల్లా పింఛన్లు రాష్ట్రంలోనే అధికం



### పింఛన్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్ ఇబ్బందులు అధిగమించి మాట ప్రకారం పింఛన్లు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దేశంలోకెల్లా అధిక మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 48వ వార్డు అమీర్ హైదర్ నగర్లో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పలువురు లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. పింఛన్ల నగదు సక్రమంగా జరుగుతుందా? లేదా? అని లబ్దిదారులను ఆరా తీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. బి.నాగమ్మక, సందేపోగు సుకుమార్, వడ్డే లక్ష్మీదేవి, యూ.లక్ష్మన్నలకు వృద్ధాప్య, కే.డ్యాని, వి.రామకృష?లకు దివ్యాంగుల పింఛన్లు అందజేశారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వారికి క్రమం తప్పకుండా ప్రతి నెలా 1వ తేదీ, ఆరోజు సెలవు రోజు ఉంటే ఒకరోజు ముందే పింఛన్ల నగదు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా పక్కా ప్రణాళిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పింఛన్ల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. పేదలకు రోజువారీ ఖర్చులకు పింఛన్ల నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అమీర్ హైదర్ నగర్ నందు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తొలి దశలో రూ.1.54 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్కటిగా తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం పెంచి ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చుస్తారని పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్ల పంపిణీ ఒక్క రాష్ట్రంలోనే పకడ్బందీగా జరుగుతుందని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీరెకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్ల నగదు అందిస్తోందన్నారు. నగరంలో ప్రతి నెలా సుమారు 36 వేల మందికి రూ.16 కోట్ల రూపాయలు పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఆమీర్ హైదర్ కాలనీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, రూ.40 లక్షలతో డబ్లూబియం రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ టెండర్ దశలో ఉందని, రూ.1.16 కోట్ల సిసి రహదారి నిర్మాణానికి సైతం చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.



## ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జూన్ 02 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com